# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 241 | పేజీలు 16 | వెల 4/- | మంగళవారం 19 ఆగష్టు 2025


రూ. 904 కోట్లతో

# అమరావతికి నూతన ఊపు

- సీఆర్డీఏ సమావేశంలో 9 ప్రతిపాదనలకు ఆమోదం
- గోల్డ్ క్లస్టర్‌కు భూ సమీకరణకు గ్రీన్ సిగ్నల్
- అమరావతికి ప్రత్యేక వాహక సంస్థ (ఎస్‌పివి)
- విటి, ఎస్ఆర్ఎంకు అదనపు భూ కేటాయింపు
- ఈ సీజన్‌లోనే నిర్మాణాలకు స్పష్టమైన రూపం: సీఎం
- 9 కీలక ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్
- ఐకానిక్ వంతెనకు డిజైన్ ఎంపికకు ఆదేశం
- త్వరలో బయో ఇంజినీరింగ్ యూనివర్సిటీ
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం



*అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 51వ సీఆర్డీఏ సమావేశంలో రూ.904 కోట్ల మౌలిక వసతుల పనులకు ఆమోదం లభించింది. గోల్డ్ క్లస్టర్, స్పోర్ట్స్ సిటీ, ఐకానిక్ వంతెన వంటి ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ద్వారా అమలు చేస్తారని నిర్ణయించారు. మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్, విశ్వవిద్యాలయాలకు అదనపు భూకేటాయింపులు, బయో ఇంజినీరింగ్ యూనివర్శిటీ వంటి ప్రతిపాదనలు అమరావతికి భవిష్యత్ రూపమిస్తున్నాయి.*

## వర్షాలపై అప్రమత్తత అవసరం

*- ఉత్తరాంధ్ర పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష*



- అల్పపీడనం తీవ్రంగా మారే సూచనలు: సీఎస్ విజయానంద్ సమీక్ష
- జిల్లా కలెక్టర్లు పూర్తి అప్రమత్తంగా ఉండాలి: సీఎం
- నదులు, వాగులు ఉప్పొంగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు
- వర్షభారంతో విద్యాసంస్థలకు సెలవులపై సూచనలు
- ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు, విభాగాల మధ్య సమన్వయం తప్పనిసరి
- ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి: సీఎం ఆదేశాలు



## స్త్రీశక్తి పథకానికి అద్భుతమైన రెస్పాన్స్

- సోమవారం ఒక్క రోజే 18 లక్షల మంది ఉచిత ప్రయాణాలు
- జీరో ఫేర్ టికెట్ ద్వారా మహిళలకు రూ.7 కోట్లకు పైగా ఆదా
- 4 రోజుల్లో 47 లక్షల మంది ప్రయాణం..రూ.19 కోట్ల లబ్ది
- గుర్తింపు కార్డు సాఫ్ట్ కాపీ చూపినా ఉచిత ప్రయాణానికి ఓకే
- ఘాట్ రూట్లలో కూడా పథకం వర్తింపు
- స్త్రీశక్తి పథకం పై సీఎం చంద్రబాబు సమీక్ష

## జీడి, మిర్చి, మామిడి బోర్డుల ఏర్పాటు

- ఆక్వా, పామాయిల్ రైతులకు తక్షణ ఉపశమన చర్యలు చేపట్టండి
- పారిశ్రామిక అభివృద్ధికి రూ.5,811 కోట్లు మంజూరు చేయండి
- భూ బదిలీ, పార్కుల ఎంపికపై కేంద్రం స్పష్టత ఇవ్వాలి
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో లోకేష్ కీలక భేటీ

## దుగరాజపట్నం పోర్టు అభివృద్ధికి కేంద్ర సహకారం

- షిప్ బిల్డింగ్ యూనిట్‌కు రూ.3,500 కోట్ల ప్రాజెక్టు
- 110 సాగర్‌మాల ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి
- పోర్టు ఆధారితంగా ఉపాధి, అభివృద్ధి లక్ష్యం
- జలరవాణా మార్గాలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- నెల్లూరులో భారీ పెట్టుబడులు, వేలాది ఉద్యోగాలు
- కేంద్ర ఓడరేవులు, జలరవాణాశాఖల మంత్రి సర్బానందతో లోకేష్ భేటీ

# అమరావతికి నూతన ఊపు

## - రూ.904 కోట్ల మౌలిక పనులకు ఆమోదం

- **సీఆర్డీఏ సమావేశంలో 9 ప్రతిపాదనలకు ఆమోదం**
- **గోల్డ్ క్లస్టర్‌కు భూ సమీకరణకు గ్రీన్ సిగ్నల్**
- **అమరావతికి ప్రత్యేక వాహక సంస్థ (ఎస్‌పివి)**
- **విటి, ఎస్ఆర్ఎంకు అదనపు భూ కేటాయింపు**
- **ఈ సీజన్‌లోనే నిర్మాణాలకు స్పష్టమైన రూపం: సీఎం**
- **9 కీలక ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్**
- **ఐకానిక్ వంతెనకు డిజైన్ ఎంపికకు ఆదేశం**
- **త్వరలో బయో ఇంజనీరింగ్ యూనివర్సిటీ**
- **సీఎం చంద్రబాబు అధ్యక్షతన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం**





**అమరావతి, ఆగస్టు 18(ఎల్లో సింగం):** రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. సోమవారం సచివాల యంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం 9 ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. రాజధాని అమరావతిలో చేపట్టే వివిధ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు సీఆర్డీఏ అథారిటీ తన ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ , స్మార్ట్ ఇండస్ట్రీస్, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్ వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు చేసేందుకు అంగీకారాన్ని తెలిపింది. మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూ సమీకరణ చేసేందుకు కూడా అథారిటీ అమోదించింది.

మంగళగిరిలోని ఆత్మకూరు వద్ద 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్ ను ఏర్పాటు చేసేందుకు భూ సమీకరణ చేయాలన్న సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ అమోదాన్ని తెలియచేసింది. దీని కోసం ప్రత్యేకంగా ఎల్పీఎస్ నిబంధనలకు కూడా అథారిటి ఆమోదించింది.

మరోవైపు గోల్డ్ క్లస్టర్ వద్ద ప్రత్యేక ఎకో సిస్టం వచ్చేలా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

రూ.5 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని.. 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని సీఆర్డీఏ అథారిటి అభిప్రాయం వ్యక్తం చేసింది.

రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామ పంచాయితీల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ కింద రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది.

భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధృవీకరణ సర్టిఫికెట్‌లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా సీఆర్డీఏ అథారిటి ఆమోదాన్ని తెలిపింది. అమరావతి రాజధాని నగరంలో సివరేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రూ. 411 కోట్లు, అలాగే వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు చేసేందుకు అథారిటీ అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు సీఎం అధ్యక్షతన అథారిటీ ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

### ఈ సీజన్‌లోనే రాజధానికి ఒక రూపం

రాజధానిలో చేపట్టే నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేసేలా ఆన్ లైన్ లో ఉంచాలని అన్నారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలు పూర్తి చేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్ సిటీ లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ , రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు. రాజధాని ప్రాంతంలో కాలుష్య రహిత పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రతిష్టాత్మక బయో ఇంజినీరింగ్ యూనివర్సిటీ కూడా అమరావతికి రానుందని సీఎం పేర్కొన్నారు. దేశంలో మరే ప్రాంతానికీ లేని భౌగోళికపరమైన సానుకూలతలు అమరావతికి ఉన్నాయని... అందుకే ఇక్కడ చేపట్టే నిర్మాణాలన్నీ ఐకానిక్ గా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రాజెక్టు పరిధిలోనూ ఆర్ధిక కార్యాకలాపాలు జరిగేలా ప్రణాళికలు ఉండాలని సీఎం సూచించారు. సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ కె.విజయానంద్, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీకి చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వర్షాలపై అప్రమత్తత అవసరం

## - ఉత్తరాంధ్ర పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష

- **అల్పపీడనం తీవ్రంగా మారే సూచనలు: సీఎస్ విజయానంద్ సమీక్ష**
- **తాజా పరిస్థితిని సిఎంకు వివరించిన సిఎస్**
- **జిల్లా కలెక్టర్లు పూర్తి అప్రమత్తంగా ఉండాలి: సీఎం ఆదేశం**
- **నదులు, వాగులు ఉప్పొంగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు**
- **వర్షభారంతో విద్యాసంస్థలకు సెలవులపై సూచనలు**
- **ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు, విభాగాల మధ్య సమన్వయం తప్పనిసరి**
- **ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి: సీఎం ఆదేశాలు**

**అమరావతి, ఆగస్ట్ 18(ఎల్లో సింగం):** రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కుండపోతగా కురుస్తున్న వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌తో సోమవారం సచివాలయంలో సమీక్షించారు. అల్పపీడనం వాయుగుండంగా మారుతుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేయాలని సిఎస్‌కు సూచించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో పలుచోట్ల నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహించడం, కొండప్రాంతాలు కోతలకు గురికావడంతో అధికారులు ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలని సూచించారు. ప్రజలకు సమాచారం అందించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని... అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని సిఎం అన్నారు. ముందస్తు సన్నద్ధతతో, అప్రమత్తతో ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా చూడాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.



# స్త్రీశక్తి ఉచిత బస్సు పథకానికి అద్భుతమైన రెస్పాన్స్

- 4 రోజుల్లో 47 లక్షల మంది ప్రయాణం.. రూ.19 కోట్ల లబ్ది
- సోమవారం ఒక్క రోజే 18 లక్షల మంది ఉచిత ప్రయాణాలు
- జీరో ఫేర్ టికెట్ ద్వారా మహిళలకు రూ.7 కోట్లకు పైగా ఆదా
- 4 రోజుల్లో 47 లక్షల మంది ప్రయాణం.. రూ.19 కోట్ల లబ్ది
- గుర్తింపు కార్డు సాఫ్ట్ కాపీ చూపినా ఉచిత ప్రయాణానికి ఓకే
- ఘాట్ రూట్లలో కూడా పథకం వర్తింపు
- స్త్రీశక్తి -ఉచిత బస్సు ప్రయాణం పథకంపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, ఆగస్ట్ 18(ఎల్లో సింగం):** ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ పథకం స్త్రీశక్తికి అద్భుతమైన స్పందన కనిపిస్తోంది. రోజు రోజుకీ మహిళా ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. సోమవారం ఒక్క రోజులోనే 18 లక్షల మందికి పైగా మహిళలు జీరో ఫేర్ టికెట్ తో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. దీంతో వారికి రూ.7 కోట్లకు పైగా ఆదా అయ్యింది. పథకం ప్రవేశపెట్టిన నాలుగు రోజుల్లో 47 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోగా.. దాదాపు రూ.19 కోట్ల మేర వారికి ఆదా అయ్యింది. రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం అమలు తీరుపై ఆర్టీసీ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్షించారు. ఘాట్ రూట్‌లలోని ఆర్టీసీ సర్వీసుల్లో స్త్రీ శక్తి పథకం అమలుకు ముఖ్యమంత్రి అంగీకారాన్ని తెలిపారు. ఈమేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ప్రయాణించే మహిళల గుర్తింపు ధృవీకరణ కోసం ఆధార్ జిరాక్సుతో పాటు మొబైల్ డిజిటల్ లాకర్లోని సాఫ్ట్ కాపీని కూడా అనుమతించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మరోవైపు రోజువారీ ప్రయాణంలో తమకు ఎంత మేర ఆదా అవుతుందన్న అంశాలను మహిళలు తమతో సంతోషంగా పంచుకుంటున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. స్త్రీశక్తి పథకం వర్తించే సర్వీసులను మహిళలు సులభంగా గుర్తించేలా బస్సు లోపలా బయటా బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## తప్పుడు ప్రచారం కాదు..


# నిజమైన పాలనే మా బలం!

- వైసీపీపై మండిపడ్డ సీఎం చంద్రబాబు
- సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం
- చెప్పినవన్నీ అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం
- కష్టపడ్డవారికి పదవులు.. నాయకులకు స్పష్టమైన సందేశం
- రాజకీయ ముసుగులో రౌడీలను కట్టడి చేస్తాం
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్

**అమరావతి, ఆగష్టు 18(ఎల్లో సింగం):** నిత్యం విషం చిమ్మడం, తప్పుడు ప్రచారం చేయడమే వైసీపీ పని అని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు ఆక్షేపించారు. రాజధాని అమరావతి మునిగిపోయిందని.. ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయంటూ సొంత టీవీ, పత్రికలు, అనుబంధ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ అధ్యక్షులు, కో-ఆర్డినేటర్లు, జోనల్ కో-ఆర్డినేటర్లు, గ్రామ, మండల స్థాయి కార్యకర్తలతో సోమవారం సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహణ, పార్టీ కమిటీల నియామకం, తదితర అంశాలపై నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ దుష్ప్రచారంపై మాట్లాడుతూ తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండించాలని నేతలకు ఆయన పిలుపునిచ్చారు. రాజధానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఊళ్లు మునుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాజధాని కోసం పొన్నూరును ముంచారని ఒకసారి వార్త వేశారు. కొండవీటి వాగు ఎత్తిపోతల పంపులు పనిచేయడం లేదని మరోసారి ప్రచారం చేశారు. ప్రకాశం బ్యారేజ్ ప్రమాదంలో పడిందని మరో వార్త వేశారు. తప్పుడు ప్రచారంతో గందరగోళం సృష్టించాలని వైసీపీ యత్నిస్తోంది, వీటిని ఎప్పటికప్పుడు ఖండించాలి, ఈ విషయంలో మంత్రులు, పార్టీ నేతలు చొరవ చూపాలి. ఖండించకపోతే తప్పుడు ప్రచారాలనే నిజం అనే స్థాయికి తీసుకెళ్లారు. మంచి గురించే కాదు.. చెడు చేసేవారి గురించీ ప్రజలను చైతన్య పరచాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### చెప్పినవి చేస్తున్నాం

రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం కోసం, ప్రజలకు వివరించేందుకు చేపట్టిన



సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం అయ్యింది. సాంకేతికతను ఉపయోగించుకుని ఇంటింటికి వెళ్లి ప్రజలకు పథకాలను వివరించాం. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 1.24 కోట్ల కుటుంబాలను నేరుగా కలిశాం. ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇంఛార్జు ఏ గ్రామానికి ఏ సమయంలో వెళ్తున్నారో యాప్ ద్వారా తెలుసుకున్నాం. అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా చూస్తే..... ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతోంది. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన ఎమ్మెల్యేలను, నేతలను ప్రజలు ఆహ్వానించారు... ప్రభుత్వాన్ని దీవించారు, ఇదొక సానుకూల సూచిక, ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్ 6 పథకాలను అమలు చేస్తున్నాం కాబట్టే ప్రజల్లో ఈ స్థాయి సంతృప్తి వ్యక్తం అయ్యింది. పింఛన్ల పెంపు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి- ఉచిత బస్సు ప్రయాణ పథకాలను చెప్పిన విధంగా అమలు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు.

### కష్టపడ్డ ప్రతిఒక్కరికి పదవులు

ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. దీని కోసం నాయకులు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలి. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల కోసం నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నాం. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించాం. ఇతర పదవుల భర్తీ కూడా త్వరలోనే చేపడతామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### మరింత బాధ్యతగా ఉండాలి

రాష్ట్రంలో నేర చరిత్ర కలిగిన ఒక పార్టీ ఉంది. వాళ్ల పని నిత్యం విషం చిమ్మడం, తప్పుడు ప్రచారం చేయడమే. సోషల్ మీడియా, సొంత టీవీ, పత్రికల్లో, అనుబంధ మీడియాతో అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. తప్పుడు ప్రచారంతో ప్రజలను

గందరగోళ పరచాలి అనే సిద్ధాంతంతోనే వైసీపీ నిత్యం పనిచేస్తోంది. వైసీపీ చేస్తున్న ఏ ప్రచారాన్ని పరిశీలించినా వాళ్ల కుట్ర ఏంటో అర్థం అవుతుంది. మనపై చేసే అసత్య ప్రచారాలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇంఛార్జు, కార్యకర్తలు మరింత క్రమశిక్షణతో ఉండాలి. ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలు మరింత బాధ్యతగా ఉండాలి... మీ మాట, మీ చర్య పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉండకూడదు. వివాదాలకు ఏ ఒక్కరూ ఆస్కారం ఇవ్వకూడదు, రాజకీయ ముసుగులో ఉండే రౌడీలను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో కఠినంగా ఉంటాం. పార్టీ కమిటీలను సాధ్యమైనంతవరకు ఈ నెల చివరికి పూర్తి చేయాలి. దీనికి సంబంధించి పనిని వేగవతం చేయాలి. ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌తో ముఖాముఖి భేటీ అవుతున్నాను. మంచి చెడులు వారితో చర్చిస్తున్నాను. పొరపాట్లు ఉంటే సరిదిద్దుతూ సూచనలు ఇస్తున్నా. ప్రజలు మనపై అనేక ఆశలు పెట్టుకున్నారు. వారి ఆకాంక్షలను తీర్చేలా నేతల, ప్రభుత్వ పనితీరు ఉండాలి. దీన్ని మనసులో పెట్టుకుని ప్రతి ఒక్కరూ పనిచేయాలని సీఎం చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### ప్రజలతో మమేకమయితే..

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నేతలను అభినందిస్తున్నాను. టీడీపీ అభ్యర్థులను గెలిపించి కాలర్ ఎగరేసి తిరిగేలా, గర్వపడేలా అంతా పని చేశారు. వివేకానందరెడ్డికి న్యాయం చేయండి. 30 ఏళ్ల తర్వాత ఓటు వేసే అవకాశం కల్పించినందుకు దండాలు అని బ్యాలెట్ బాక్సులో స్లిప్పులు రాసి వేశారు. ఇది పులివెందులలో ఇన్నాళ్ల పరిస్థితికి అద్దం పడుతోంది. కానీ ఇప్పుడు ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి ఓట్లు వేశారు. నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు చట్టబద్ధంగా వ్యవస్థలు పనిచేశాయి కాబట్టే అంత మంది పోటీ చేశారు. అంత మంది స్వేచ్ఛగా ఓట్లువేశారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా కూటమి అభ్యర్థులు గెలవాలి. ప్రజలతో మమేకమై, వారి అవసరాలు తీర్చి, సమస్యలు పరిష్కరిస్తే ప్రతి ఎన్నికల్లోనూ సునాయాసంగా గెలుస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## నిర్మలా సీతారామన్‌తో మంత్రి లోకేష్ భేటీ



న్యూఢిల్లీ: కేంద్ర ఆర్ధికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదారంగా అర్థిక సాయం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పనుల పురోగతిని వివరించిన లోకేష్...ఎపిలో కొత్త ప్రాజెక్టులకు సహకారం అందించాల్సిందిగా నిర్మలా సీతారామన్ కు విజ్ఞప్తిచేశారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్‌కు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ: ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సీపీ రాధాకృష్ణన్ ను రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ న్యూడిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైననందుకు టీడీపీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాలకు గవర్నర్ గా పనిచేసిన అనుభవం రాబోయే రోజుల్లో దేశానికి సమర్ధవంతమైన సేవలు అందించడానికి ఉపకరిస్తుందని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరైన రాధాకృష్ణన్ తమలాంటి కొత్తతరానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.

# దుగరాజపట్నం పోర్టు అభివృద్ధికి కేంద్ర సహకారం

- ❑ షిప్ బిల్డింగ్ యూనిట్‌కు రూ.3,500 కోట్ల ప్రాజెక్టు
- ❑ 110 సాగర్‌మాల ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి
- ❑ పోర్టు ఆధారితంగా ఉపాధి, అభివృద్ధి లక్ష్యం
- ❑ జలరవాణా మార్గాలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- ❑ నెల్లూరులో భారీ పెట్టుబడులు, వేలాది ఉద్యోగాలు
- ❑ కేంద్ర ఓడరేవులు, జలరవాణాశాఖల మంత్రి సర్బానందతో లోకేష్ భేటీ



**న్యూఢిల్లీ, ఆగష్టు 18(ఎల్లో సింగం):** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన మారిటైమ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పోర్టుల ఆధారిత అభివృద్ధి, జలరవాణా ప్రాజెక్టులకు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర షిప్పింగ్, ఓడరేవులు, జలరవాణా శాఖల మంత్రి సర్బానంద సోనవాల్ తో మంత్రి నారా లోకేష్ నారా లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద హామీ ఇచ్చిన దుగ్గిరాజపట్నం ఓడరేవును వేగవంతం చేయండి. దుగరాజపట్నం నౌకానిర్మాణం, ఓడరేవు క్లస్టర్ అభివృద్ధి కోసం గుర్తించారు. అక్కడ ప్రధాన ఓడరేవుతోపాటు 2వేల ఎకరాల్లో రూ.3,500 కోట్ల పెట్టుబడితో నౌకా నిర్మాణం, మరమ్మతు కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. పోర్టు అనుబంధరంగాల్లో రూ.26వేల కోట్ల పెట్టుబడులు, 5వేల ప్రత్యక్ష, 30వేల పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. దీనిద్వారా నెల్లూరు జల్లా ఆర్థివృద్ధిని పెంచుతుంది. దుగరాజపట్నం పోర్టుకు రాష్ట్ర ఈక్విటీగా భూమిని ఇప్పటికే సేకరించి ఇచ్చాం, ఎస్ పివి మోడల్ లో ప్రపంచస్థాయి భాగస్వాములను ఆకర్షించి పారిశ్రామిక కారిడార్లతో అనుసంధానించాలన్నది ఎపి ప్రభుత్వ లక్ష్యం.

సాగర్ మాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో రూ.1.14లక్షల కోట్ల విలువైన 110 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ యాంకరేజి పోర్టుల్లో వార్ఫ్ లు, స్లిప్ వేల అప్ గ్రేడ్, జీవవైవిధ్యం కోసం రూ.200 కోట్లు మంజూరు చేయండి. గోదావరి - కృష్ణానదులపై కొత్త జలరవాణా మార్గాలు, కార్గో టెర్మినల్స్, ఫ్లోటింగ్ జెట్టీల అభివృద్ధికి రూ.127.5 కోట్లు మంజూరు చేయండి. పోర్టుల్లో రవాణా కార్యకలాపాల అభివృద్ధికి ఆయా పోర్టులకు అనుసంధానంగా మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

రివర్ టూరిజంను ప్రోత్సహించడంలో భాగంగా అమరావతి-విజయవాడ స్ట్రెచ్ తో సహా పట్టణ జలమార్గాలను అభివృద్ధి చేయాలని ఎపి ప్రభుత్వం భావిస్తోంది. పిపిపి మోడల్ లో చేపట్టే ఈ ప్రాజెక్టుల వల్ల రోడ్ల రద్దీని తగ్గించడమేగాక సరుకును జలమార్గాలకు మోడల్ షిఫ్ట్ ను సులభతరం చేస్తాయి. ఎపిలోని తీరప్రాంతంలో పోర్టు ఆధారిత అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, గ్లోబల్ కాంపిటీటివ్ నెస్ పై దృష్టిసారించాం, ఎపిలో సామాజిక, ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చే ఈ ప్రాజెక్టులకు కేంద్రం సహాయం అందించడంతోపాటు అనుమతలు మంజూరు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు.

# క్వాంటమ్ వ్యాలీ, ఆర్‌టిఐహెచ్‌లకు ఆర్థిక సాయం అందించండి

- ◆ అశ్వనీ వైష్ణవ్‌తో భేటీలో కీలక విజ్ఞప్తులు చేసిన లోకేష్
- ◆ క్వాంటమ్ వ్యాలీకి రూ.1000 కోట్లు, ఆర్ టిఐహెచ్‌లకు రూ.300 కోట్లు మంజూరు చేయండి
- ◆ అమరావతిని నేషనల్ క్వాంటమ్ క్లస్టర్‌గా గుర్తించండి
- ◆ ఏఐ, డీప్‌టెక్, ఎస్‌టిఎం కోసం నూతన అకాడమీలు, ఫెలోషిప్‌లకు కేంద్ర భాగస్వామ్యం
- ◆ విశాఖలో సముద్రగర్భ కేబుల్ ల్యాండింగ్ వేగవంతం చేయండి
- ◆ RTGS లెన్స్, డేటా లేక్ వంటి ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టులు కేంద్ర దృష్టికి
- ◆ వికసిత భారత్ 2047లో భాగంగా ఏపీ టెక్ విప్లవానికి బ్రాండింగ్ చేయండి
- ◆ కేంద్ర రైల్వే, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో లోకేష్ భేటీ



**న్యూఢిల్లీ, ఆగష్టు 18(ఎల్లో సింగం):** అడ్వాన్స్ డ్ టెక్నాలజీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు, క్వాంటమ్ ఆవిష్కరణలు, విధానపరమైన సంస్కరణల్లో ముందున్న ఆంధ్రప్రదేశ్ కు సహకారం అందించాలని మంత్రి నారా లోకేష్ కేంద్రానికి విజ్ఞప్తిచేశారు. రాష్ట్రానికి ఇటీవల సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేయడంపై కేంద్ర రైల్వే, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వనీ వైష్టవ్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు ద్వారా ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఐటి పెట్టుబడులను ప్రోత్సహించడం వల్ల వలసలను తగ్గించి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి అవకాశం ఏర్పడుతుంది. టైర్-3 నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఐటి పరిశ్రమ విస్తరించేలా ఆదాయపన్ను మినహాయింపులు ఇవ్వాల్సి ఉంది. ఇందుకోసం అత్యవసరంగా పర్మినెంట్ ఎస్టాబ్లిష్ మెంట్ రూల్స్‌లో సవరణలు చేపట్టండి. విదేశీ క్లౌడ్ సర్వీసు ప్రొవైడర్లు భారత్‌లో పెట్టుబడి పెట్టడానికి, ప్రపంచ పోటీతత్వాన్ని మెరుగుపర్చడానికి ఇది అనివార్యం. ఆంధ్రప్రదేశ్ లో ఐపిని కాపాడుతూ పరివర్తనాత్మక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వీలుగా ఎఐ శిక్షణ, టెక్స్ట్ అండ్ డాటా మైనింగ్ (TDM) మినహాయింపుల కోసం సెక్షన్ - 52కి కాపీరైట్ చట్టసవరణ చేపట్టాలి.

భారతదేశంలో మొట్టమొదటి జాతీయస్థాయి క్వాంటమ్ క్లస్టర్ గా అమరావతి క్వాంటమ్ వ్యాలీ పార్కును, రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ కు నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా అధికారికంగా కేంద్రస్థాయి ఆమోదం తెలపాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. క్వాంటమ్ వ్యాలీకి రూ. 1000 కోట్లు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు రూ. 300 కోట్లు సాయం అందించండి. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ను సెంట్రల్ ఇన్నొవేషన్ అండ్ డిజిటల్ హెల్త్ మిషన్ లో చేర్చండి. అమరావతిలో గ్లోబల్ క్వాంటమ్ సమ్మిట్, ఇండియా ఇన్నోవేషన్ వీక్ -2026ను నిర్వహణకు అవకాశం కల్పించండి. అమరావతిలో నేషనల్ క్వాంటమ్ రిసెర్చి ఇనిస్టిట్యూట్, ఐఐటి/ఐఐఎస్ సి సహకారంతో నేషనల్ క్వాంటమ్ మిషన్ ఆధారిత డీప్ టెక్ స్కిల్ అకాడమీ ఏర్పాటు చేయండి. జాతీయ విద్యావిధానం - 2020 (NEP) కింద ఫెలో షిప్ ప్రోగ్రామ్ లు, ఎఐ యూనివర్సిటీ, పాఠశాల స్థాయిలో స్టెమ్ పాఠ్యాంశాలను ఏకీకృతం చేయడానికి కేంద్ర సహకారం అందించండి. డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్లోబల్ డాటా సెంటర్ల పెట్టుబడులను ఆకర్షించడానికి విశాఖపట్నంలో సముద్రగర్భ కేబుల్ ల్యాండింగ్ పనులను వేగవంతం చేయండి. ఎలక్ట్రానిక్స్ తయారీ, సెమీ కండక్టర్స్, డిస్ప్లే ఫ్యాబ్ లు, గ్లోబల్ ఐటి సామర్థ్యాల కోసం ఎపి ప్రభుత్వం 2024-25లో ప్రకటించిన నూతన విధానాన్ని వివరిస్తూ విశాఖపట్నంలో ఐటి పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రోత్సహకాలను అందించాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసిన ప్రతిష్టాత్మక ఇన్నొవేషన్ ఎకోసిస్టమ్, డేటా ఇంటిగ్రేషన్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, ఏఐ & డీప్ టెక్, విజువల్ ఇంటెలిజెన్స్, పీపుల్ పర్సెప్షన్, పబ్లిక్ అలర్ట్ ప్లాట్‌ఫామ్‌ల పనితీరును ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తమ ఫ్లాగ్ షిప్ ప్రాజెక్టుల్లో డేటా లేక్, RTGS లెన్స్, PGRS, CPGRAMS, అన్నదాత సుఖీభవ, డ్రోన్ మార్ట్, KPI డాష్‌బోర్డ్‌లు, AWARE ప్లాట్‌ఫామ్, ఉద్యోగుల పనితీరు ట్రాకింగ్ సాధనాలు ఉన్నాయని చెప్పారు. డేటా సెంటర్ పార్కు, క్వాంటమ్ వ్యాలీ, ఆర్ టిఐహెచ్ లను వికసిత్ భారత్ -2047లో అంతర్భాగాలుగా బ్రాండింగ్ చేసేందుకు, ఆంధ్రప్రదేశ్ ను జాతీయస్థాయి ఆవిష్కరణల్లో ముందంజలో ఉంచేందుకు కేంద్రం మద్దతు అందించాల్సిందిగా కోరారు. సమగ్ర డిజిటల్ నైపుణ్య పెంపుదల, ఇ-గవర్నెన్స్, డీప్ టెక్ పరిశోధన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న స్టెమ్ విద్య కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంపై చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ర్యాపిడ్ టెక్ ఇంక్యుబేషన్, క్వాంటమ్, బయోటెక్, గ్రీన్ టెక్నాలజీ రంగాల్లో ఎంఎస్‌ఎంఇల ప్రోత్సాహానికి ఎపిలో సంస్కరణలను అమలు చేసేందుకు కేంద్ర మంత్రి అశ్వనీ వైష్టవ్ అంగీకారం తెలిపారు.

# జీడి, మిర్చి, మామిడి బోర్డుల ఏర్పాటు అవసరం

- ఆక్వా, పామాయిల్ రైతులకు తక్షణ ఉపశమన చర్యలు చేపట్టండి
- పారిశ్రామిక అభివృద్ధికి రూ.5,811 కోట్లు మంజూరు చేయండి
- భూ బదిలీ, పార్కుల ఎంపికపై కేంద్రం స్పష్టత ఇవ్వాలి
- పీయూష్ గోయల్‌తో లోకేష్ కీలక భేటీ



**న్యూఢిల్లీ, ఆగష్టు 18(ఎల్లో సింగం):**
ఎపి అనేక కీలక వ్యవసాయ ఉత్పత్తుల్లో అగ్రగామిగా ఉంది, అయితే రైతులు ఉత్పాదకత, మార్కెట్ అస్థిరత, ఎగుమతి పోటీతత్వంలో పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారు, ఈ సమస్యను పరిష్కరించి సప్లయ్ చైన్ ను బలోపేతం చేయడానికి ఎపిలో ప్రత్యేక వ్యవసాయ ఉత్పత్తుల బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కేంద్రాన్ని కోరారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయుష్ గోయల్ తో మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... జీడిపప్పు ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండోస్థానంలో ఉంది. ఎపిలో 1.38లక్షల హెక్టార్లలో రైతులు జీడిపంట పండిస్తూ ప్రతిఏటా 1.68 లక్షల మెట్రిక్ టన్నుల జీడిపప్పును ఉత్పత్తి చేస్తున్నారు. ఎక్కువ వయసు కలిగిన జీడితోటల నుంచి ఉత్పాదకత తగ్గిపోవడం, పంటకోత తర్వాత మౌలిక సదుపాయాల లేమి వంటి సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రాసెసింగ్ ఆధునీకరణ, పారదర్శకతమైన వ్యాపారం ద్వారా రైతులకు మెరుగైన ధరలను అందించేందుకు శ్రీకాకుళంలో జీడి బోర్డు మంజూరు చేయండి.

ఎపిలో మరో ముఖ్యమైన మిర్చి పంటను 11.67లక్షల హెక్టార్లలో రైతులు సాగు చేస్తున్నారు. ధరల హెచ్చుతగ్గులు, దళారీలపై ఆధారపడటం, పంటకోత నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిర్చి రైతుల ఆదయాన్ని స్థిరీకరించి, ప్రపంచవ్యాప్తంగా మిర్చి ఎగుమతులను పెంచడానికి గుంటూరులో మిర్చి బోర్డు ఏర్పాటు చేయండి. మామిడి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలో 2వస్థానంలో ఉంది. ఎపిలో ప్రతిఏటా దాదాపు 50లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పత్తి చేస్తున్నారు. బంగినపల్లి మామిడి పళ్లకు జిఐ గుర్తింపు ఉన్నప్పటికీ తక్కువ దిగుబడి, మౌలిక సదుపాయాల లేమి, మార్కెట్ యాక్సెస్ లేకపోవడంతో రైతులు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. సప్లయ్ చైన్, ప్రపంచ పోటీతత్వాన్ని బలోపతం చేసేందుకు చిత్తూరులో మామిడి బోర్డును ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు.

ఎపి కీలకమైన పారిశ్రామిక కారిడార్లతో వ్యూహాత్మక ప్రాంతంగా అభివృద్ధి చెందుతోంది. ఆయా కారిడార్ల పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం నిధులు అవసరం. రాష్ట్రంలోని మూలపేట, చిలమత్తూరు, కుప్పం, దొనకొండలలో 4 కొత్త నోడల్ లను అభివృద్ధి చేసేందుకు అనుమతులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. నీరు, విద్యుత్, రోడ్డు, రైలు వంటి మౌలిక సదుపాయాల కోసం రూ.5,811 కోట్ల గ్రాంట్ మంజూరు చేయండి.

విజయవాడ చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి) పరిధిలో చిత్తూరు నోడ్ కు అనుమతి ఇవ్వండి. ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్ లకు సంబంధించి మాస్టర్ ప్లాన్లు ఇప్పటికే ఆమోదం పొందాయి. రెండు నోడ్ లకు టెండర్లు సిద్ధంగా ఉన్నాయి. ఈపిసి విడుదలకు నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (NICDC) ఆమోదం పెండింగ్ లో ఉంది. ఈ ప్రాజెక్టును వెంటనే అమలుచేసి పెట్టుబడులను ఆకర్షించేందుకు వెంటనే అనుమతులు మంజూరు చేయండి.

ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికీకరణను వేగవంతం చేయడానికి, కొత్త పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు పలు చోట్ల భూ బదిలీ సమస్యలు ప్రధాన అవరోధంగా ఉన్నాయి. భారత ప్రభుత్వ పరిధిలోని ఉప్పు భూములను ఎపిఎంబికి బదిలీ చేయండి. పోర్టుల అభివృద్ధికి మచిలీపట్నంలో 507ఎకరాలు, మూలాపేటలో 385 ఎకరాల బదిలీ ఫైలు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉంది. దేశవ్యాప్తంగా 100 పారిశ్రామిక పార్కులను భారత ప్రభుత్వం ప్రకటించింది. పారిశ్రామిక పార్కులకు అనువైన 32 ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్ షార్ట్ లిస్ట్ చేసింది. ఎంపిక ప్రమాణాలు,

టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్, నిధుల మద్దతుకు సంబంధించి డిపిఐఐటి నుండి స్పష్టత ఇవ్వండి. దేశంలో అతిపెద్ద ఆక్వా ఎగుమతిదారు అయిన ఆంధ్రప్రదేశ్... ఆక్వా ఉత్పత్తులపై అమెరికా సుంకాల నేపథ్యంలో తీవ్ర నష్టాలను చవిచూస్తోంది. దీనిని భర్తీచేసేందుకు కేంద్రం నుంచి తక్షణమే ఉపశమన చర్యలు చేపట్టండి. క్రూడ్ పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని తగ్గించడంతో ధరలు పడిపోయి పామాయిల్ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పామాయిల్ రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలతో కూడిన ప్యాకేజి అందజేయాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కు మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

### ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిశ

### మత్తు వ్యసనాలకు చెక్ - మానవ సంబంధాలపై స్పష్టత

**మంగళగిరి, ఆగష్టు 18(ఎల్లో సింగం):**
యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై పేరుకలపూడి, దుగ్గిరాల మండలం ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు.

అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు బుక్స్, స్టేషనరీ తదితర సామాగ్రిని ఎల్లో సింగం బృందం ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో మంగళగిరి నియోజకవర్గంలోని శ్మశాన వాటికలకు కొత్త రూపు

**-ఎనిమిది శ్మశానవాటికలను అధునాతన సౌకర్యాలతో అభివృద్ధి చేయించిన మంత్రి నారా లోకేష్**

**-మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన స్థానిక నాయకులు**

తాడేపల్లి:ఎల్లో సింగం ప్రతినిధి....

మంగళగిరి నియోజకవర్గంలో ఒకప్పుడు చెట్లు, పుట్టల మధ్య దర్శనమిచ్చే శ్మశాన వాటికలు ఇప్పుడు కొత్తరూపును సంతరించుకుంటున్నాయి. మంత్రి నారా లోకేష్ కృషితో నియోజకవర్గంలోని అన్ని సామాజికవర్గాల శ్మశాన వాటికల రూపురేఖలు మారుతున్నాయి. మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో వడ్డేశ్వరం గ్రామంలో ఉన్న ఎనిమిది శ్మశాన వాటికలను అధునాతన సౌకర్యాలతో అభివృద్ధి చేయించారు. ఆ అభివృద్ధి పనులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు సోమవారం ప్రారంభించారు. గ్రామంలో ఉన్న అన్ని శ్మశాన వాటికలకు చుట్టూర ప్రహరీ గోడలు లేకపోవడంతో పాటు ఇతర సమస్యను గ్రామస్తులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన త్వరితగతన సొంత నిధులతో అభివృద్ధి పనులను చేయించారు. ప్రత్యేక నిర్మాణాలతో కూడిన చితులు, వెయిటింగ్ హాళ్లు, తాగునీరు, మరుగుదొడ్లు, స్నానపు గదులు వంటి సదుపాయాలతో అభివృద్ధి పనులు చేయించారు. కేశ ఖండనం, దుస్తులు మార్చుకునేందుకూ గదులతో పాటు బూడిద నిల్వ సౌకర్యం వంటివి అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనితో గ్రామస్తులు మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో వడ్డేశ్వరంలో గ్రామంలో హిందూ, ముస్లిం, మాదిగ, మాల, గౌడ, రజక, కన్వెర్టడ్, యాదవ-మరాఠి, సామాజికవర్గాల శ్మశాన వాటికలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అన్ని మతాలకు చెందిన శ్మశానవాటికలను మంత్రి నారా లోకేష్ దశల వారీగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చేస్తున్న అభివృద్ధి దేశంలోని ఏ నియోజకవర్గంలో కూడా చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈపూరి బాబు, నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు, ఎర్రగుంట్ల భాగ్య రావు, మల్లవరపు వెంకట్, షేక్ రియాజ్, వేమూరి మైనర్ బాబు, ఎండీ ఇబ్రహీం, కొల్లి శేషు, దాసరి కృష్ణ, కాంట్రాక్టర్ వెలగపూడి కిషోర్ బాబు, బొర్రా కృష్ణ వందన, షేక్ అక్రమ్, ఎస్.కె ఇబ్రహీం, యలమంచిలి పద్మజ, మద్దినేని సుబ్రహ్మణ్యం, జోరుగా దాసు, గుంపెన నాగేశ్వరరావు, షేక్ ఇమాంస, అంజుమన్, కమిటీ పెద్దలు, క్రిస్టియన్ పాస్టర్లు, గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.





## అర్హులైన వికలాంగులకు పెన్షన్ అందుతుంది ఆందోళన వద్దు

## జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్

చిత్తూరు ఆగస్టు 18:-ఎల్లో సింగం ప్రతినిధి....

అర్హులైన ప్రతి విభిన్న ప్రతిభావంతునికి ప్రభుత్వానిబంధనల మేరకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హామీ ఇచ్చారు సోమవారం జిల్లా సచివాలయంలోని పీజీఆర్ఎస్ లో భాగంగా సుమారు 50 మంది ఆరోగ్య పెన్షన్ కేటగిరీ కింద వికలాంగులు తమకు పెన్షన్ వెరిఫికేషన్ లో భాగంగా తలెత్తిన సమస్యలను వివరిస్తూ జిల్లా కలెక్టర్కు అర్జీలను ఇచ్చారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వికలాంగుల పెన్షన్ల సమస్యలను ఓపికగా విన్నారు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారు ఆరోగ్య పింఛను మరియు వికలాంగుల పెన్షన్ వెరిఫికేషన్ మరియు అసైన్మెంట్ కొరకు ఆదేశాలు జారీ చేసి ఉన్నారని ఆయన తెలిపారు ప్రత్యేక వైద్య బృందాల ద్వారా ఆరోగ్య పెన్షన్లను పెన్షన్దారులు సదరన్ క్యాంపు ద్వారా ఆరోగ్య వికలాంగులపెన్షన్లను గుర్తించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు అందులో భాగంగా పెన్షన్ దారుల వివరాలను అర్హతను పరిశీలించడం జరుగుతుందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులతో ఎవరైనా అర్హులు కా రని భావించడం జరిగితే వారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు నోటీసు ఇచ్చిన పెన్షన్లు నిలిపివేస్తారన్న



అపోహ భయాందోళనలు చందావద్దని ఆయన భరోసా ఇచ్చారు గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రటరీ ద్వారా మండల స్థాయిలో ఎంపీడీవోల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన పతి ఒక్కరికి నిబంధనల మేరకు పెన్షన్ అందలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రులు ఆనం -నారాయణ భేటీ



నెల్లూరు ఎల్లో సింగం ప్రతినిధి....

సచివాలయంలో దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ భేటీ అయ్యారు .మంత్రి ఆనం ఛాంబర్ లో ఇరువురు మంత్రులు మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది .నెల్లూరు జిల్లాకు సంబందించిన రాజకీయ పరిస్థితులు ,అనుసరించాల్సిన వ్యూహాలు ,చేయాల్సిన అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు .జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమిష్టిగా ముందుకెళ్లాలని నిర్ణయించారు .

## బోనులో మరో చిరుత

## చిరుతను ఎస్ వి జూపార్కు తరలించిన అధికారులు

తిరుపతి : ఎల్లో సింగం ప్రతినిధి....

తిరుమల ఎస్వీ వర్సిటీలో.. గత పదిహేను రోజులుగా అటవీశాఖ నిరంతర నిఘా ఫలించింది.ఆదివారం అర్ధరాత్రి అటవీశాఖ నిర్మించిన బోనులో ఓ మగ చిరుత పులి చిక్కింది. ఈ చిరుతను ఎస్ వి జూపార్క్ తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. అటవీ శాఖ అధికారులు నిరంతరం సీసీ కెమెరాలు ద్వారా చిరుత జాడలను నిఘా ఉంచారు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమలకు ముఖద్వారం అలిపిరి నుంచి శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల వరకు ఇటీవల చిరుతలు సంచరిస్తున్నాయి. అలిపిరి బైపాస్ రోడ్డు లోని అరబిందో కంటి ఆసుపత్రికి సమీపంలో మూడు వారాల కిందట బైక్ పై వెళుతున్న ఓ వ్యక్తిపై చిరుత పులి దాడి చేసింది. ఈ ఘటనతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు శేషాచలం కొండలకు దిగువన దట్టమైన అడవిలో ఒక బోను ఏర్పాటు చేశారు. అందులో ఓ జంతువును కూడా ట్రాప్ కెమెరాలు అమర్చారు. 15 రోజులుగా నిరంతరం నిఘా ఉంచినప్పటికీ చిరుత బోనులో చిక్కలేదు. ఈ పరిస్థితిని అధ్యయనం చేసిన తిరుపతి అటవీ శాఖ అధికారులు , చిరుత సంచారం పై దృష్టి నిలిపారు.తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పరిపాలనా భవనం వెనుక మరో మూడు బోన్లను అమర్చారు. తిరుమల అలిపిరి బైపాస్ రోడ్డుకు కేవలం కొంత దూరంలోనే మెట్ల మార్గం ఉంది. వన్య మృగాలతో ప్రజలకు ప్రాణ నష్టం జరగకూడదని తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తో సహా సమీపంలోని అడవిలో నాలుగు చోట్ల చిరుత పులుల కోసం బోన్లు ఏర్పాటు చేశారు. గత మూడు వారాలుగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం క్యాంపస్, వేదిక్ విశ్వవిద్యాలయం అలిపిరి - జూ రోడ్డు సమీపంలో చిరుతపులి సంచారంపై నివేదికల ఆధారంగా నాలుగు ట్రాప్ బోనులను వ్యూహాత్మకంగా ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో, ఒక మగ చిరుతపులి ఈ బోనులో చిక్కింది.

## అన్నదాత సుఖీభవ' ఫిర్యాదుల స్వీకరణకు ఆఖరి తేదీ ఆగస్టు 20

విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి....

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రైతులకు పెట్టుబడి సాయంగా అందించే "అన్నదాత సుఖీభవ పథకం " లబ్ది పొందుటకు అర్హత ఉండి కూడా లబ్ధి పొందని రైతులు ఈ నెల 20లోగా ఆయా రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులకు దరఖాస్తు చేసుకోవాలని డి.యమ్.ఎఫ్ విజయకుమారి , జిల్లా వ్యవసాయ అధికారి వారు ఎన్ టి ఆర్ జిల్లాలోని రైతు సోదరులకు తెలియజేయడమైనది. ఇంతకు ముందు పరిశీలన లేదా ధృవీకరణలో తిరస్కరించబడిన దరఖాస్తుదారులు, మరియు ఈ కేవైసీ చేసుకోని కారణంగా తిరస్కరణకు గురైన రైతులు ఆయా రైతు సేవా జిల్లా వ్యవసాయ అధికారి వారు ఎన్ టి ఆర్ జిల్లాలోని రైతు సోదరులకు తెలియజేయడమైనది. ఇంతకు ముందు పరిశీలన లేదా ధృవీకరణలో తిరస్కరించబడిన దరఖాస్తుదారులు, మరియు ఈ కేవైసీ చేసుకోని కారణంగా తిరస్కరణకు గురైన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవాలని చెప్పారు. కాగా గత నెల 27 వరకు స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి, అర్హులను గుర్తించి నిధులు జమ చేసినట్లు వెల్లడించారు. కాబట్టి రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరడమైనది.

# రైతుల బాగుకోరే ప్రభుత్వం మాది

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**- రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు**

**- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలిస్తున్న చంద్రన్న**

**- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం : మంత్రి సవిత**

**- సోమందేపల్లి నుంచి పెనుకొండ వరకు భారీ ట్రాక్టర్ ర్యాలీ**

**- 10 కిలో మీటర్ల సాగిన ర్యాలీ**

**- భారీగా తరలొచ్చిన రైతులు**



పెనుకొండ :ఎల్లో సింగం ప్రతినిధి....

అన్నదాతల బాగు కోరుకునే ప్రభుత్వం తమదని, రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ మొదట విడత నిధులు జమ సందర్భంగా సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మంత్రి సవిత ఆధ్వర్యంలో రైతులు భారీ ట్రాక్టర్ల ర్యాలీ చేపట్టారు. సోమందేపల్లి నుంచి పెనుకొండ మార్కెట్ యార్డ్ వరకూ పది కిలో మీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో రైతులు, రైతు కూలీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పెనుకొండ మార్కెట్ యార్డ్ వద్ద తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చుతున్నారన్నారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. ఉచిత ఇసుకతో పాటు మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పేరుతో నిధులు అందజేశామన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో ఇవ్వని విధంగా సామాజిక పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. వితంతు, వృద్ధాప్యపు పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించుకుండా అడ్డుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. దేశ విదేశాలకు తిరిగి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్రంలో భ్రష్టుపట్టిన విద్యా వ్యవస్థను మంత్రి లోకేశ్ గాడినపెడుతున్నారన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తూ ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని తెలిపారు.

**అన్నం పెట్టే రైతన్నకు ఆర్థిక భరోసా**

రైతు పచ్చగా ఉంటేనే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనేది సీఎం చంద్రబాబు ప్రగాఢ విశ్వాసమన్నారు. సమాజానికి అన్నం పెట్టే రైతన్న పెట్టుబడి కోసం ఎవ్వరికీ చేయి చాపకూడదనే అన్నదాత సుఖీభవ పథకాన్ని సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. దీనిలో భాగంగా ఏడాదికి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయాన్నిఅందజేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. తొలి విడతగా రూ.7 వేలను రైతుల ఖాతాల జమ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు అని తెలిపారు. 46,85,838 మంది రైతులకు వారి ఖాతాల్లో మొదటి విడతగా 2,342. 92 కోట్లు జమచేశామన్నారు. రెండో విడతగా రూ.7 వేలు, మూడో విడతగా రూ.4 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ తో పాటు విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలతో పాటు వ్యవసాయంలో సాంకేతికతను జోడిస్తున్నామని, డ్రోన్స్, శాటిలైట్, సెన్సార్, డీప్‌టెక్ వినియోగిస్తున్నామని తెలిపారు. రైతులకు సబ్సిడీపై డ్రోన్లు అందజేస్తున్నామన్నారు. వంద శాతం సబ్సిడీపై స్ప్రింకర్లు అందజేస్తున్నామన్నారు. పొలం పిలిచింది కార్యక్రమంతో రాష్ట్రంలో సాగు పెంచేలా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారని మంత్రి సవిత తెలిపారు.

**అపర భగీరథుడు చంద్రబాబు**

సీఎం చంద్రబాబు అపర భగీరథుడని, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మంత్రిసాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మంత్రి సవిత వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**10 కిలో మీటర్ల మేర భారీ ట్రాక్టర్ల ర్యాలీ**

అంతకుముందు సోమందేపల్లి నుంచి పెనుకొండ మార్కెట్ యార్డ్ వరకూ పది కిలో మీటర్ల మేర భారీ మంత్రి సవిత ట్రాక్టర్ల ర్యాలీ జరిగింది. నియోజక వర్గానికి చెందిన భారీ సంఖ్యలో రైతులు, రైతు కూలీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ నిధులు మంజూరు చేసి పెట్టుబడి సాయం చేసిన సీఎం చంద్రబాబుకు రైతులు కృతజ్ఞతలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భారీ సంఖ్యలో ట్రాక్టర్లతో రైతులు తరలి రావడంతో సోమందేపల్లి-పెనుకొండ రహదారికి కిక్కిరిసి పోయింది. రైతుల నినాదాలతో పెనుకొండ దద్దరిల్లిపోయింది.

## త్వరలో పెనుకొండ లోని ఎన్ హెచ్44 బైపాస్ కు సర్వీస్ రోడ్ నిర్మాణము

**- పలుసార్లు కేంద్ర మంత్రికి విన్నపించిన మంత్రి సవిత**

**- త్వరలో రోడ్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని తెలిపిన ఎన్ హెచ్ అధికారులు ..**

**- సర్వీస్ రోడ్డును అధికారులతో కలసి పరిశీలించిన మంత్రి సవిత ..**



సత్యసాయి పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ 44 వ జాతీయ రహదారి సర్వీస్ రోడ్ త్వరలో పూర్తీ చేస్తామని మంత్రి సవిత తెలిపారు. నేడు %చీ౯% అధికారులతో కలసి మంత్రి సవితమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత గారు మాట్లాడుతూ నిత్యం రద్దీగా రాకపోకలు ఉండటంతో గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఈ సమస్యను పలుసార్లు కేంద్ర రవాణా శాఖ మంత్రులు నితిన్ గడ్కరికి విన్నపించామని , ఈ ప్రాంతం చాలా రద్దీగా ఉండాలని ప్రతి రోజు వందల సంఖ్యలో పుట్టపర్తి కొత్తచెరువు గోరంట్ల మండలాల నుంచి కియా పరిశ్రమకు వాహనాలు వస్తుంటాయని అదే విధంగా పుట్టపర్తి జిల్లా కేంద్రంలో ఇతర ప్రాంతాలకు ఈరహదారి మీదుగా వెళ్తారని ఈ విషయమై కేంద్ర రవాణా శాఖ మంత్రులు గడ్కరికి తెలియచేయగా నిధులు మంజూరు చేశారని, కేంద్రమంత్రికి మంత్రి సవితమ్మ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకువచ్చిన విద్యార్థినులు



విజయవాడ,ఎల్లో సింగం ప్రతినిధి....

తమ కళాశాల కు చెందిన ఇద్దరు డిగ్రీ విద్యార్థినులు ఇంటర్నేషనల్ సర్వీస్ లెర్నింగ్ ఫెలోషిప్ కు ఎంపిక చేయబడి ఫిలిప్పీన్స్ లో యూనివర్సిటీ ఆఫ్ సేన్ కార్లోస్ , సేబు సిటీ లో ముగించుకుని ఇండియా కు వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు యాజమాన్యం వారిని సత్కరించింది. ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ జసింత క్వాడ్రస్ మాట్లాడుతూ కె.కాంతి పునీత డిగ్రీ బయోటెక్నాలజీ, జి శ్వేత బి. ఎ హిస్టరీ ఈ ఇద్దరు స్టూడెంట్స్ సర్వీస్ లెర్నింగ్ ఫెలోషిప్ లో భాగం గా ఆగస్టు 3వ తేది నుండి ఆగస్టు 11వ తేదీ వరకు ఫిలిప్పీన్స్ కొంజరిగిన కాథలిక్ కమ్యూనిటీస్, మరియు ఇతర కమ్యూనిటీస్ పై అవగాహన మరియు సమాజ అవసరాలలో యువత పాత్ర సమాజ అవసరాలకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్స్ తీసుకోవటం మరియు లోకల్ కమ్యూనిటీస్ పై అధ్యయనం మరియు సహాయం అందచేయటం తదితర అంశాలపై శిక్షణ పొందారని, ఈ ప్రతిష్టాత్మకమైన ఫెలోషిప్ పొందటం వల్ల తమ కళాశాలకు ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలను. తీసుకువచ్చారని తమకు ఇది గర్వ కారణమని ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ జసింత క్వడ్రస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సిస్టర్ ఇన్నాసియా, జి. ఉష కుమారి డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై టీటీడీ ఈవో సమీక్ష

తిరుమల ఎల్లో సింగం ప్రతినిధి....



తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్న నేపథ్యంలో టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామలారావు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్ .వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజులతో పాటు టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలోని ముఖ్యాంశాలు ఇలా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలి రోజు పట్టు వస్త్రాల సమర్పణ.- సెప్టెంబర్ 28న గరుడ సేవ, అక్టోబర్ 2న చక్రస్నానం.రద్దీ నిర్వహణకు రద్దీని ముందుగా అంచనా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఈవో ఆదేశం.అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహన రాకపోకలను అంచనా వేసేందుకు టెక్నాలజీ సాయం తీసుకోవాలని ఆదేశం.ఎక్కువమంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టాలని ఆదేశం.ఆలయంలో, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో జిల్లా పోలీసులతో సమన్వయంతో భద్రత, బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈవో ఆదేశం.తిరుమలలో పార్కింగ్ స్థలాలను ఎంపిక చేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం. ఆలయ కైంకర్యాలు, వాహనసేవలు, ఇంజినీరింగ్ పనులు, వసతి గృహాలు, కల్యాణకట్ట, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, గార్డెన్ విభాగం అలంకరణలు, శ్రీవారి సేవకుల సేవలు, మీడియా %ు% సోషల్ మీడియాలో ప్రచారం, మే ఐ హెల్ప్ యూ సెంటర్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, టీటీడీ మరియు ఏపీఎస్ఆర్టీసీ తరపున రవాణా సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లపై సమగ్రంగా చర్చ జరిగింది.ఈ సమావేశంలో టీటీడీ ఎఫ్ఏ అండ్ సీఏఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎం జగదీష్, ఇతర టీటీడీ, పోలీసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# మాట చెప్పాం... చేసి చూపాం

**- ఏడాదిలో సూపర్ సిక్స్.. సూపర్ హిట్ చేశాం**

**- రాష్ట్రానికి ఆదాయ మార్గాలు అన్వేషిస్తూ.. సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి**

**- వైకాపా చేసిన తప్పుడు కార్యక్రమాల సరిదిద్దేందుకే సమయం సరిపోతోంది**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కుటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పిన హామీలను ఏడాదిలోనే చేసి చూపామని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా పలమనేరులో ఆదివారం నియోజకవర్గంలోని రైతులు భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పెద్ద చెరువు నుంచి మార్కెట్ యార్డ్ వరకు వందలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించిన రైతు సంబరాల సభలో ఆయన ప్రసంగించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చి రైతులతో మమేకం కావడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. ఎన్నికలకు ముందు కూటమి పార్టీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అందులో భాగంగా పింఛన్లకు సంబంధించి చెప్పిన మాట ప్రకారం నాలుగు వేలకు పెంచడమే కాక అధికారం చేపట్టిన వెంటనే అమలు చేశామన్నారు. గత ప్రభుత్వంలో ఒక్కబిడ్డకే అమ్మ ఒడి ఇస్తే ఈ ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చి మాట నిలబెట్టుకున్నామన్నారు. రైతు భరోసా కింద గతంలో 14వెలు ఇస్తే ఈ ప్రభుత్వం 20వెలు ఇస్తున్నామన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 15న ఉచిత బస్సు అమలు చేసి చూపామని తెలిపారు. 2019-24లో జగన్ ప్రభుత్వం చేసిన అరాచకాలు అవినీతితో రాష్ట్రం అదా పాతాళానికి తొక్కడంతో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని మళ్లీ గాడీలో పెట్టి కార్యక్రమాలు చేయడానికి ఏడాది పట్టిందని వివరించారు. ఏడాది కాలంలో రైతులకు ఇబ్బందికరమైన
ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని రద్దు పరిచామని, మెగా డీఎస్సీ తదితరాలను అమలు చేశామని గుర్తు చేసారు. పలమనేరులో రైతుల కోసం 33 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ సదుపాయాన్ని కల్పించనున్నామన్నారు. ఇక మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. గతంలో జగన్ ప్రభుత్వం రైతులను ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని మూర డ్రిప్ పైపు కూడా ఇవ్వలేదన్నారు. గతంలో రైతుల సంక్షేమం కోసం హంద్రీనీవా ద్వారా నీళ్లు తీసుకొస్తే ఎన్నికలకు ముందు జగన్ స్టంట్స్ చేసి చూపించి రైతుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని ప్రదర్శించారని విమర్శించారు. నేడు 2వేల కోట్లతో హంద్రీనీవా, గాలేరు- నగరి ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని జగన్ భయానక వాతావరణం లోకి నెట్టేయడంతోజగన్ భయానక వాతావరణం లోకి నెట్టేయడంతో పెట్టుబడిదారులు పారిపోయే పరిస్థితి ఏర్పడిందని మళ్ళీ జగన్ ను



రానివ్వకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఏదేమైనా గత ప్రభుత్వం చేసిన తప్పుడు కార్యక్రమాలు సరిదిద్దేందుకే సమయం సరిపోతున్నదన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చెప్పిన కార్యక్రమాలన్నీ చేశామని చిత్తశుద్ధితో మాట ప్రకారం పని చేస్తూ సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు ఆర్వి బాలాజీ, రామచంద్ర నాయుడు, విష్ణువర్ధన్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ, సోమశేఖర్ గౌడ్,ఆనంద,నాగరాజు రెడ్డి, ఆర్.బి.సి కుట్టి, బిజెపి అధ్యక్షుడు విజయ్ జనసేన నాయకులు దిలీప్ లతో పాటు నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

---

# నిరంతర యజ్ఞంలా కందుకూరు పట్టణ అభివృద్ధి

**- సీఎం రిలీఫ్ ఫండ్ విడుదలలో రికార్డ్**

**- 86 మంది లబ్ధిదారులకు 85.50 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ...**

**- నాలుగు నెలల్లోనే చెత్త క్లియరెన్స్**

**- సాక్షి పత్రికలో అన్ని పిచ్చిరాతలే. ..**

**-మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు పట్టణ అభివృద్ధి నిరంతర యజ్ఞంలా సాగుతుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారు పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పామూరు రోడ్డు జంక్షన్ వరకు రోడ్ల వెడల్పు, డివైడర్ ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అంబేద్కర్ విగ్రహం నుంచి వాసవి నగర్ వరకు డబుల్ రోడ్డు, డివైడర్ నిర్మాణం, సెంటర్ లైటింగ్ ఏర్పాటు కోసం మూడు రోజుల్లో భూమి పూజ చేయబోతున్నాము. ఏళ్ల క్రితం ఎప్పుడో నిర్మించిన సైడ్ కాలువల స్థానంలో కాంక్రీట్ కాలవలు నిర్మించేందుకు 2 కోట్ల రూపాయల నుడా నిధులు ఖర్చు తెలిపారు..
కందుకూరు తెలుగుదేశం కార్యాలయంలో సోమవారం ఉదయం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారు మీడియా సమావేశం నిర్వహించారు...
కందుకూరు పట్టణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో పక్క ప్రణాళిక ద్వారా ముందుకు వెళుతూ, నిధుల సమీకరణకు ప్రయత్నిస్తున్నాం. ప్రజలు మా మీద పెట్టుకున్న ఆశలన్నీ నెరవేర్చటానికి కృషి చేస్తున్నాం. కందుకూరు పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తయారు చేయడమే నా లక్ష్యం.అధికార కూటమి ప్రభుత్వంపై సాక్షి మీడియా పిచ్చి రాతలు రాస్తోంది. వాస్తవంగా ఇక్కడ జరుగుతున్నది ఒకటైతే, సాక్షిలో మరో విధంగా రాస్తున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద కందుకూరు నియోజకవర్గంలో 31, 850 మంది లబ్ధిదారులు ఉంటే, వారిలో 31 వేల మంది ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. గత వైసిపి ప్రభుత్వం లో 30% మందికి ఈ నిధులు జమ కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని సంక్షేమ పథకాలలో 99 శాతం మంది అర్హులకు నిధులు జమ చేయడం జరిగింది. గడచిన ఐదేళ్లలో కందుకూరు పట్టణ అభివృద్ధికి ఒక పైసా కూడా నిధులు మంజూరు చేయలేదు. పట్టణ అభివృద్ధి కోసం 20 కోట్లు ఇస్తామని, రామాయపట్నం పోర్టు శంకుస్థాపనకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. తరువాత ఒక్క పైసా కూడా విడుదల కాలేదు.
ఏడాది ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కందుకూరు వచ్చినప్పుడు, 50 కోట్లు కందుకూరు పట్టణ అభివృద్ధికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 7 కోట్ల రూపాయలు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయి. మరో 5 కోట్లతో ప్రతిపాదనలు పంపగా, ఆ నిధులు కూడా త్వరలో మంజూరు కాబోతున్నాయి. గెలిచిన తొలి ఏడాదిలోనే సుమారు 10 కోట్ల రూపాయలపైగా అభివృద్ధి పనులు చేశామంటే, అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. కానీ ఇవన్నీ దాచిపెట్టి సాక్షి పత్రికలో అబద్ధాలు రాస్తున్నారు. ఇకనైనా సాక్షి మీడియా తన విధానాన్ని మార్చుకోవాలి. జరుగుతున్న వాస్తవాలను ప్రచురించాలి. ప్రజలను మోసం చేసేలా అవాస్తవాలు రాయొద్దు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేసిన దారుణాల వల్లే వైసిపి 11 సీట్లకు పరిమితమైంది. తాజాగా పులివెందులలో కూడా డిపాజిట్లు దక్కలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు విడుదల చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 500 మంది లబ్ధిదారులకు ఉదారంగా నిధులు విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి సంవత్సరంలోనే ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయడం ఒక రికార్డు. తాజాగా 86 మంది లబ్ధిదారులకు 85.5 లక్షలు మంజూరు చేయటం జరిగింది...
వలేటివారిపాలెం మండలం కలవల్ల గ్రామానికి చెందిన అబ్బూరి పుల్లయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయాడు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అత్యధికంగా 10.5 లక్షల రూపాయలు విడుదలయ్యాయి. పేదల పట్ల, వారి ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి గారు ఎంత శ్రద్ధ చూపిస్తున్నారనేదానికి ఇది ఒక ఉదాహరణ.
ఈరోజు గుడ్లూరు మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు 14.40 లక్ష రూపాయలు, కందుకూరు మండలానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు 12.39 లక్ష రూపాయలు, కందుకూరు పట్టణానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు 17.54 లక్ష రూపాయలు లింగసముద్రం మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు 7.28 లక్ష రూపాయలు ఉలవపాడు మండలానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు 6.75 లక్షల రూపాయలు మరియు వలేటివారిపాలెం మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు 16.35 లక్షల రూపాయలను నియోజకవర్గం లోని 4 లబ్ధిదారులకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (%బాజ%) 10.25 రూపాయల విలువైన చెక్కులను అందజేశారు..ఈ సందర్భంగా ఇంత పెద్ద మొత్తంలో పేదల ఆరోగ్యం కొరకు నిధులు విడుదల చేస్తున్న కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియుపెద్ద







మొత్తంలో పేదల ఆరోగ్యం కొరకు నిధులు విడుదల చేస్తున్న కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు కందుకూరు శాసనసభ్యులు యువ నాయకులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు..కందుకూరు పట్టణంలో ఇళ్ల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ కారణంగా ప్రజలు ఎన్నో బాధలు పడుతున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా దాదాపు లక్ష టన్నుల చెత్త ఇక్కడ పేరుకుపోయి ఉంది. ప్రభుత్వ సహకారంతో ఇప్పుడు ఆ చెత్తను రీసైక్లింగ్ చేసే ప్రక్రియను మొదలుపెట్టాం. నాలుగు నెలల లోపే ఇక్కడ చెత్తనంతా రీసైక్లింగ్ చేసి, డంపింగ్ యార్డ్ స్థలాన్ని అందంగా మారుస్తాం. పట్టణ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరుతున్నాను.
ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుసారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పాల్గొన్నారు..

# ఎరువుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు

- వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో త్వరితగతిన ఎరువులు సరఫరా అవ్వాలి
- ఢిల్లీ పర్యటనలో రాష్ట్రానికి రావాల్సిన ఎరువులను వేగవంతంగా అందచేయాలని కేంద్రాన్ని కోరిన మంత్రి నారా లోకేష్
- రైతులు ఆందోళన చెందొద్దని, ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ, ఆగస్ట్ 18: ఎల్లో సింగం ప్రతినిధి....

ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, ప్రణాళిక బద్ధంగా జరిగేటట్లుగా సరైన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యవసాయ అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అదేశించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఎరువుల పంపిణీ సజావుగా సాగుతున్నా కూడా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలుసుకున్న మంత్రి విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, మార్క్ ఫెడ్ ఎండీ మనజీర్ జిలాని సామున్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులు మొత్తం 16.73 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ఉందని, వాటిలో (యూరియా 6.22 లక్షల మెట్రిక్ న్నులు, డి.ఏ.పి- 2.60 లక్షల మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి- 0.70 లక్షల మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.94 లక్షల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు %-% 6.30 లక్షల మెట్రిక్ టన్నులు) అవసరం ఉందని కమిషనర్ ఢిల్లీరావు మంత్రికి వివరించారు. కేంద్రం నుండి ఆగస్ట్ నెలకు సంబంధించి రావల్సిన ఎరువులు రాష్ట్రానికి సరైన సమయంలో అందలేదని దాంతో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి ఇప్పటివరకు 10.39 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చాయని, ప్రారంభ నిల్వలు 7.13 లక్షల మెట్రిక్ టన్నులతో కలిపి మొత్తం 17.53 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను రాష్ట్రంలోని రైతులకు అందుబాటులో ఉంచామని, 10.96 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందచేశామని, 6.56 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంస్థలు, ప్రైవేటు వ్యాపారుల వద్ద అందుబాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులను రైతులకు సకాలంలో అందచేశాం, అయినా కూడా పలు ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇది పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైతే రైతులు ఇబ్బందులు పడుతున్నారో వెంటనే గుర్తించి ఆయా ప్రాంతాలకు మార్క్ ఫెడ్ గోదాములలో నిల్వలు ఉన్నటువంటి ఎరువులను త్వరితగతిన జిల్లాలలోని ఆయా ప్రాంతాలకు మార్క్ ఫెడ్ గోదాములలో నిల్వలు ఉన్నటువంటి ఎరువులను త్వరితగతిన జిల్లాలలోని సహకార సంస్థలకు పంపాలని



ఆదేశించారు. ప్రైవేట్ వ్యాపారులు ఎక్కువ ధరలకు యూరియాను, డీఏపీని అమ్ముకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి రావల్సిన పెండింగ్ ఎరువుల విషయంపై కేంద్ర మంత్రి నడ్డాను వేగంగా ఎరువులను అందచేయాలని కోరారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన ఎరువులు ఆర్ ఎఫ్ సీ రామగుండం నుండి 19,000 మెట్రిక్ టన్నులు , కాకినాడ పోర్ట్ కు రావాల్సిన ఎరువులు కనీసం 30,000 మెట్రిక్ టన్నులు, గంగవరం పోర్ట్ కు రావాల్సిన 18,500 మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి వచ్చేలా చర్యలు చేపడతామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వేగవంతంగా జిల్లాలకు యూరియా అందేలా చర్యలు తీసకుంటామని, 3 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా అందుబాటులో ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. కావాలని యూరియా కొరత సృష్టిస్తే ఎవరిని ఉపేక్షించమని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ జేడీ కృపదాస్, మార్క్ ఫెడ్ జీఎం శ్రీనివాస్, వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో దళితులు ఉన్నతస్థాయికి ఎదగాలి....

- దళితుల ఆత్మగౌరవం చంద్రబాబుపాలనతో సాధ్యం.
- రాప్తాడు నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎం.ఎస్.రాజు
- పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు...
- ఘన స్వాగతం పలికిన రామగిరి మండలం ప్రజలు





గరిమేకలపల్లి / రామగిరి :ఎల్లో సింగం ప్రతినిధి....

భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో దళితులంతా ఉన్నతస్థాయికి ఎదగాలని ఎం.ఎస్.రాజు అన్నారు. దళితుల ఆత్మగౌరవం, దళితజాతి అభివృద్ధి ముఖ్యమంత్రివర్యుల శ్రీ నారా చంద్రబునాయుడు గారితోనే సాధ్యమని పేర్కొన్నారు. సత్యసాయిజిల్లా, రామగిరి మండలం, గరిమేకలపల్లి గ్రామంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త పరిటాల శ్రీరామ్ ఏర్పాటు చేసిన భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు సోమవారం ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎం.ఎస్.రాజుకు గరిమేకలపల్లి గ్రామం, రామగిరి మండలం ప్రజలు ఘనస్వాగతం పలికారు. గ్రామ మహిళలు పూర్ణకలశాలతో స్వాగతం పలికారు. హారతులు పట్టి ఎం.ఎస్.రాజు, పరిటాల శ్రీరామ్ కు ఘనస్వాగతం పలికారు. దారిపొడవునా డప్పువాయిద్యాల మధ్య ఎం.ఎస్.రాజు, పరిటాల శ్రీరామ్ లపై గ్రామస్తులు పూలవర్షం కురిపించారు. విగ్రహావిష్కరణ అనంతరం నిర్వహించిన సభలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ......

దళితులు ఆత్మగౌరవంతో బ్రతకడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తుంది. దళితుల అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుగారి సారథ్యంలోని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. కూటమి ప్రభుత్వంలో దళితులు ధైర్యంగా బ్రతుకుతున్నారు. గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో దళితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు దళితులను అన్నివిధాలా అణగదొక్కారు. సాక్షాత్తూ ఒక వైసీపీ ఎమ్మెల్సీనే తన డ్రైవర్ దళితుడైన సుబ్రహ్మణ్యంను చంపి, డోర్ డెలివరీ చేస్తే జగన్మోహన్ రెడ్డి ఈ ఘటనపై కనీసం నోరెత్తి స్పందించిన దాఖలాలు లేవు. జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో దళిత మహిళ నాగమ్మపై అత్యాచారం చేసి చంపేస్తే జగన్మోహన్ రెడ్డి కనీసం నోరెత్తి ఇందేంటని ప్రశ్నించలేదు, నిందితులపై చర్యలు తీసుకోలేదు. డాక్టర్ సుధాకర్ మాస్కు అడిగిన పాపానికి అతనిపై పిచ్చివాడు అనే ముద్ర వేసి, దారుణంగా చంపేశారు. డాక్టర్ అచ్చెన్న, ఓంప్రతాప్, కిరణ్ ఇలా అనేకమంది జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు బలయ్యారు. దళితులకు చంద్రబాబుగారు అందించిన సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి రద్దు చేసి దళిత సంక్షేమానికి మంగళంపాడాడు. నేడు చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం దళితులకు జగన్మోహన్ రెడ్డి రద్దు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించడం, దళిత సంక్షేమానికి పెద్దపీట వేయడం నచ్చక....కూటమి ప్రభుత్వంపై అడుగడుగునా విషం కక్కుతున్నాడు. 2024 ఎన్నికల్లో దళితులంతా చంద్రబాబు, కూటమి అభ్యర్థులకు అండగా నిలిచి, సైకో ప్రభుత్వాన్ని కుప్పకూల్చడంతో జగన్మోహన్ రెడ్డి దళితులపై కక్షకట్టాడు. దళితులకు ఏ సంక్షేమ పథకాలు అందకూడదని, దళితులను ఇంకా అణగదొక్కాలనే కుట్రలకు తెరలేపుతున్నాడు. దళితులంతా అప్రమత్తంగా ఉండకపోతే జగన్మోహన్ రెడ్డి మరోసారి రాష్ట్రాన్ని ముంచుతాడని, దళితులను ఊచకోత కోస్తాడని ఎం.ఎస్.రాజు అన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పరిటాల శ్రీరామ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ...దళితుల అండతో దళితులంతా అప్రమత్తంగా ఉండకపోతే



జగన్మోహన్ రెడ్డి మరోసారి రాష్ట్రాన్ని ముంచుతాడని, దళితులను ఊచకోత కోస్తాడని ఎం.ఎస్.రాజు అన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పరిటాల శ్రీరామ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ...దళితుల అండతో అధికారంలోకి వచ్చిన గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడని తెలిపారు. దళితులు 2024లో జగన్మోహన్ రెడ్డికి సరైన బుద్ధిచెప్పి ఇంటికే పరిమితం చేయడం రాష్ట్రానికి చాలా మేలు జరిగిందని పేర్కొన్నారు. మరోసారి జగన్మోహన్ రెడ్డి చెప్పే అబద్దాలను నమ్మకుండా వాస్తవాలకు దగ్గరగా ఆలోచించాలని, చంద్రబాబు, కూటమి ప్రభుత్వం చేసే మంచిని చూడాలని కోరారు. దళితులంతా ఏకమైతే ఈ రాష్ట్రాన్ని చంద్రబాబు అందమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతారని, దళితులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసి అభివృద్ధిలోకి తీసుకొస్తారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఎల్లు నారాయణచౌదరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత నాయకులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనులు శ్రీకారం

యర్రవారిపాలెం ఆగస్టు 18/ఎల్లో సింగం

యర్రావారిపాలెం మండలంలో వెలసిన శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణ భూమి పూజ కార్యక్రమం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో సుమారు 18 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, ఎమ్మెల్యే ఉత్సవ కమిటీ సభ్యులు. ముందుగా బాలాలయంలోని స్వామివారిని దర్శించుకున్న టీటీడీ చైర్మన్, జిల్లా కలెక్టర్ . పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం శు భముహూర్తంలో ఆలయ ప్రాంగణంలో వేదపండితులు సాంప్రదాయ బద్దంగా శాస్త్రోక్తంగా నిర్వహించిన ఆలయ పునః నిర్మాణనికి, నూతన పుష్కరిణి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం.కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్ తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఇతర





అధికారులు.కోన సిద్ధేశ్వరస్వామివారి ఆలయం పునర్నిర్మాణానికి భూమిపూజ చేయడం దేవుడి వరం.పూర్వ జన్మ సుకృతం. శేషాచల కొండల మధ్య ఆహ్లాదకరమైన వాతవరణంలో ఉన్న సిద్ధేశ్వరాలయం చాలా పురాతణమైంది. గొప్ప చరిత్ర కలిగిన తలకోన సిద్దేశ్వర స్వామివారి ఆలయం అభివృద్ధి చేయాల్సి ఉందిని చంద్రగిరి ఎమ్మెల్యే నాని మా దృష్టి కి తీసుకొచ్చారనీ టీటీడీ చైర్మన్ బీహార్ నాయుడు తెలిపారు.తలకోన సిద్దేశ్వర స్వామివారి ఆలయం సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు ..సీఎం అనుమతితో ఆలయ పునః నిర్మాణానికి 18 కోట్లు రూపాయలు టీటీడీ నిధులు మంజూరు చేయడం జరిగింది. త్వరితగతిన ఆలయ పునః నిర్మాణం పూర్తవుతుందని ఆశీస్తున్నాను . ఆలయ పునః నిర్మాణంతో తలకోన ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుందని ఆశీస్తున్నాను. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ 15వ శతాబ్దం నాటి తలకోన సిద్దేశ్వర స్వామివారి ఆలయం మన భావితరాల కూడా చరిత్ర తెలిసే విధంగా చేయాలన్న ఉద్దేశంతోనే విషయం టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి సహకరించాలని కోరామన్నారు. తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయం ఆలయ పునః నిర్మాణ పై గత పాలకవర్గం సమావేశంలో సభ్యులు అందరూ ఆమోదం తెలిపిన తర్వాత తలకోన శివాలయానికి 18 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయానికి నిధులు మంజూరుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ,టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు , ఈవో వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు మెంబర్ శాంతారావు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ఉత్సవ కమిటీ సభ్యులు, మండల స్థాయి అధికారులు,భక్తులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆసుపత్రిలో నర్సులకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయండి

తిరుపతి ఆగస్టు 18(ఎల్లో సింగం)

కార్మిక సమస్యల పరిష్కారానికి తోడ్పడండి స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి రవికుమార్ కు సిఐటియు నేతల విజ్ఞప్తి.600 మందికి పైగా పనిచేస్తున్న స్విమ్స్ ఆసుపత్రిలో నర్సుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి కుమార్ కు విజ్ఞప్తి చేశారు. స్విమ్స్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారానికి చొరవ చూపి తోడ్పడాలని, కార్మికులకు, మహిళా కార్మికులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి అన్ని8 రకాల ప్రయత్నాలు చేస్తున్నామని, టీటీడీ యాజమాన్యంతోను, ప్రభుత్వంతోనూ చర్చించామని వీలైనంత త్వరలో అన్ని రకాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నేత కే వేణుగోపాల్, స్విమ్స్ యూనియన్ అధ్యక్షులు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి మారి ముత్తు, తదితరులతోపాటు పలువురు



కార్మికులు పాల్గొన్నారు.

## వారాహి టైల్స్ బజార్ ప్రారంభం....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

బొబ్బిలి పట్టణంలోని వారాహి టైల్స్ బజార్ ను స్థానిక ఎమ్మెల్యే బేబినాయన సోమవా రం ప్రారంభించారు.బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో గల తెర్లాం మం డలం కూనాయివలస గ్రామానికి చెందిన శం బంగి దాలినాయుడు వారాహి టైల్స్ బజార్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే



బొబ్బిలి అర్బ న్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ (బుడా) తెంటు లక్ష్మునాయుడు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

బొబ్బిలి పట్టణ కలింగ వైశ్య భవనంలో త్రైత సిద్ధాంత భగవద్గీత సమ స్త మూడు రోజులుగా నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు సోమవారం ఆఖరి రోజు బ్రహ్మకుమారీస్ సంస్థ ముఖ్యులు పాల్గొని శ్రీకృ ష్ణ జన్మాష్టమి విశేషతలు శ్రీమత్ భగవద్గీత నిఘూ డమైన రహస్యాలు తెలి యజేశారు.

1, శ్రీమత్ భగవద్గీత ఎవరు ఎప్పుడు బోధించారు?

2, భగవంతుడు కేవలం అర్జునుడి ఒక్కరికే బోధించారా? ప్రస్తుతం మనందరికీ బోధించారా? ఇలాంటి ఎన్నో విషయాలు గురిం చి బీకే.రాజేశ్వరి అక్క య్య మాట్లాడుతూ ఇది కేవలం సనాతన ధర్మాని కే కాదు ప్రపంచ మొత్తం ఆచరించవలసిన శ్రేష్ఠమై నది భగవద్గీత అని తెలి పారు.భగవద్గీత మహా వాక్యాలు ఆచరించి ప్ర తి మనిషి నిత్య జీవి తంలో ఎదురయ్యే స మస్యలు ఎలా ఎదుర్కో వాలి అనే విషయాలుపై అవగాహన కలిగించడం జరిగింది.బొబ్బిలి కళిం గ వైశ్య భవనం అధ్యక్షు డు గెంబలి శ్రీనివాసరా వు కు రాఖీ కట్టి ఈశ్వరి య కానుకను పలువురి త్రైత సిద్ధాంత సమస్థ సభ్యులకు కూడా రాఖీ కట్టి ఈశ్వరియ కానుకల ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంతో మంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు...

## భారీ వాహనాలు,వరద ప్రభావంతో పాడైన రోడ్లు పరిశీలిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.....

పార్వతీపురం పట్టణంలో భారీ వాహనాలు,వరద ప్రభావంతో పాడైన రోడ్లను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సోమవారం పరిశీలించారు. పాత బస్టాండ్, రాయగడ రోడ్డును ఆర్అండ్ బి అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. పాత బస్టాండ్, రాయగడ రోడ్డును ఆర్అండ్ బి అధికారులతో





కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు పాడైన రోడ్లకు సోమవారం సాయంత్రానికి మరమ్మతులుచే యాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

# మంత్రి లోకేష్ పర్యటనలో ఎంపీ వేమిరెడ్డి

## కేంద్ర మంత్రులను కలిసిన విపిఆర్



రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టుల సాధనే లక్ష్యంగా ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసేందుకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి పర్యటనలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ముందుగా పార్లమెంట్ పరిధిలోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీలతో నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. కేంద్రమంత్రులు జైశంకర్, జేపీ నడ్డాతో సమావేశం అయ్యారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీని కూడా మంత్రి లోకేశ్ కంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీని కూడా మంత్రి లోకేశ్ కలిశారు. బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం అందించాలని కోరారు. ఓఎన్జీసీకి చెందిన జాక్ అప్ రిగ్ కాంట్రాక్టు సాధనకు సహకరించాలని కోరారు. ఏపీలో దీపం-2 పథకానికి మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో లోకేశ్ సమావేశమై పలు రహదారుల విస్తరణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నిర్మలా సీతారామన్ ను కలిశారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్, ఎంపీల బృందం ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రం గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా శాఖల పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు చేయాల్సిన సహాయం, ప్రాజెక్టుల పై లోకేష్ చర్చలు జరిపారు. కేంద్రమంత్రులు సర్బానంద సోనోవాల్, అశ్వనీ వైష్ణవ్ గారిని కలిసిన లోకేష్, ఎంపీల బృందం వివిధ రైల్వే ప్రాజెక్టుల విషయమై సుదీర్ఘంగా చర్చించారు.

### ఎన్‌డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని మర్యాదపూర్వంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి



కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ గారిని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో ఈ మేరకు ఆయన కార్యాలయంలో ఇతర ఎంపీలతో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా సేవలందిస్తున్నారు. అంతకుముందు ఝార?ండ్ గవర్నర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. రాధాకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు జేపీ నడ్డా పిలుపునిచ్చిన నేపథ్యంలో కూటమి ఎంపీలు ఈ సందర్భంగా రాధాకృష్ణతో భేటీ అయ్యారు.

### అన్నమయ్య సైన్స్ టెక్నాలజీ కాలేజీలో బ్లడ్ డొనేషన్ క్యాంపు




**తిరుపతి ఆగస్టు 18 ఎల్లో సింగం**
రోటరీ క్లబ్ నిర్వహణలో కరకంబాడి రోడ్డు లోని అన్నమయ్య సైన్స్ %డ% టెక్నాలజీ కాలేజీలో బ్లడ్ డొనేషన్ క్యాంపులో తిరుపతి రుయా హాస్పిటల్ వారికి 135 యూనిట్స్ మరియు స్విమ్స్ వారికి 80 యూనిట్స్ రక్తదానం విద్యార్థులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం జయప్రదం చేయడంలో సహకరించిన అన్నమయ్య కాలేజీ చైర్మన్ రామచంద్రా రెడ్డి, నాగి రెడ్డి వారి కాలేజీకి చెందిన స్టూడెంట్ నేషన్ ప్రెసిడెంట్ %డ% సెక్రటరీ వారి వాలంటీర్స్ కు ధన్యవాదాలు తెలిపి రోటరీ క్లబ్ తృసరం చారు. ఇందులో తిరుపతి రోటరీ క్లబ్ కు చెందిన సోమురవికుమార్, ముచ్చేలి శ్రీకాంత్ రెడ్డి, నాగేంద్ర, రామ మోహన్ రెడ్డి, హేమ చంద్ర, రాజేంద్ర చెట్టి, పూడి. మార్కండేయ రెడ్డి, నితిన్, సాయి పాల్గొని స్విమ్స్, రుయా హాస్పిటల్ వారిని సత్కరించారు.

## ఉదయపురం - కలిగొట్టు రోడ్డు నిర్మాణానికి

### శంకుస్థాపన చేసిన కురుపాం ఎమ్మెల్యే..





**పార్వతీపురం, ఎల్లో సింగం ప్రతినిధి:**
కురుపాం మండలం, ఉదయపురం-కలిగొట్టు బీటీ రహదారి పునర్నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %డ% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి సోమవారం నాడు కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు. ఉదయపురం నుండి కలిగొట్టు గ్రామం వరకు కోటి 30 లక్షల రూపాయలతో 3.5 కిలోమీటర్లు వరకు బీటీ రోడ్డు పునర్నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రహదారులకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కడ్రక కళావతి, ఏఎంసీ వైస్ చైర్మెన్ గౌరీ శంకర్, మండల పార్టీ అధ్యక్షులు కె.వి కొండయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, ఎస్టి మోర్చా బిజెపి జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, నాయకులు రంజిత్ కుమార్ నాయక్, సుబ్బలక్ష్మి, యువరాజ్, దినేష్, తిరుపతి, దివాకర్, అప్పలస్వామి, దొరబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### వర్షాలు తగ్గేవరకు ఏజెన్సీలోని పర్యటకులకు పర్యాటక ప్రాంతాలకు అనుమతి లేదు...

## రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం



**రంపచోడవరం ఆగస్టు 18 (ఎల్లో సింగం ప్రతినిధి):**
సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలు నుండి అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలతో, తహసిల్దార్లతో, ప్రత్యేక అధికారులతో భారీ వర్షాలు కారణంగా ప్రత్యేకమైన చర్యలు చేపట్టే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట. సింహాచలం మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా అన్ని మండలాలలో ప్రజలకు అత్యవసర సమయాలలో సహాయ సహకారాలు అందించే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో ఎక్కడికి ఎక్కడ వరదలకు సంబంధించిన డ్యూటీలు వేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి పర్యటక ప్రాంతాలన్ని వర్షాలు తగ్గేవరకు పర్యాటకులకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ఆయన అన్నారు. ఏజెన్సీలో మారుమూల గ్రామాలలోని ప్రజలు వర్షాలు తగ్గేవరకు ఎట్టి పరిస్థితుల్లో కాలువలు దాటి రావద్దని అదేవిధంగా వర్షాలు తగ్గిన వెంటనే వివిధ రకాలైన వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు ఎక్కడికక్కడ నిర్వహించే విధంగా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఎక్కడికక్కడ ప్రజలకు అప్రమత్తం చేయాలని ఆయన అన్నారు. అన్ని మండలాలలో రెవిన్యూ శాఖ ద్వారా ప్రత్యేక విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. అన్ని మండలాలలో వర్షాలు తగ్గేవరకు 24%ఇ%7 లో భాగంగా అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్స్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వరదలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఎక్కడైనా వరదలకు సంబంధించిన సమస్యలు ఉన్న ఎడల అదేవిధంగా ఎక్కడైనా వరదలలో బాధపడుతున్న వారు రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని టోల్ ఫ్రీ :18004252532,08864243561 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరని ఆయన అన్నారు.

# తప్పుడు నివేదికలు ఇచ్చిన ఎమ్ ఆర్ ఓ, ఆర్ ఐ ,వి ఆర్ ఓ లపై చర్యలు తీసుకోండి

**- నర్సాపురం మెటల్ క్వారీ ని తక్షణమే నిలిపివేయాలి**

**- నరసాపురం గ్రామస్తులు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి మరియు సబ్ కలెక్టర్ వారికి ఫిర్యాదు.**

రంపచోడవరం ఆగస్టు 18 (ఎల్లో సింగం ప్రతినిధి):
మండలం నరసాపురం గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న బ్లాక్ మెటల్ క్వారీపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా గ్రామ సభ నిర్వహించి అక్రమ దారులతోటి ఎమ్మార్వో, ఆర్ఐ వీఆర్వో , కుమ్మక్కై తప్పుడు నివేదికను ఇచ్చారని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా నరసాపురం మెటల్ క్వారీ ని తక్షణమే మూసివేయాలని కోరుతూ నరసాపురం గ్రామస్తులు రంపచోడవరం ప్రాజెక్టు అధికారి వారికి మరియు సబ్ కలెక్టర్ వారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు మాట్లాడుతూ ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న క్వారీ పై ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. సమస్య పరిష్కరిస్తామని గ్రామ సభ పెట్టిన రెవెన్యూ అధికారులు అక్రమదారులకే కొమ్ముకాస్తూ తమకు అన్యాయం చేశారని ఉన్నత అధికారులకు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్పందిస్తూ నూతనంగా వచ్చిన సబ్ కలెక్టర్ వారిని పంపించి విచారణ జరిపించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఫిర్యాదుదారులు ప్రకటనలో తెలిపారు. అనంతరం ఫిర్యాదుదారులు మెటల్ క్వారీని ఉద్దేశించి మాట్లాడుతూ తప్పుడు లీజు తోటి అన్ని శాఖల అనుమతులు లేకుండా అక్రమంగా నరసాపురం లో రెండు మెటల్ క్వారీలు నడుస్తున్నాయని, ఆ రెండు మెటల్ క్వారీలు కూడా ఒకే వ్యక్తి నిర్వహిస్తున్నారని దానికి గ్రామంలో కొంతమంది బినామీలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. క్వారీ నిర్వహణదారులపై బినామీ దారులపై చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ నాయకులకు మరి కొంతమంది అధికారులకు ముడుపులు అప్పజెప్పితో ఎద్దేచగా అక్రమార్కులు నరసాపురం లో మెటల్ రాయిని దర్జాగా దోచుకుంటున్నారని దీనిపై కింది స్థాయి నుంచి ఉన్న స్థాయి అధికారుల వరకు ఇప్పటికే ఫిర్యాదు చేసి ఉన్నామని, అయినప్పటికీ మండల స్థాయి అధికారులు మాత్రమే వచ్చి అక్రమార్కులతో చేతులు కలిపి తూతూ మంత్రంగా గ్రామసభలు నిర్వహించి గ్రామంలో మేము రాజీ పడ్డట్టు తప్పుడు నివేదికలు ఇచ్చారని ఆవేదన వ్యక్తపరిచారు. కిందిస్థాయి అధికారులతోటి ఈ సమస్య పరిష్కారం కాదని ఉన్నత స్థాయి అధికారులు మా గ్రామానికి వచ్చి ఆ క్వారీ వల్ల గ్రామానికి జరుగుతున్న నష్టం రైతులకు జరుగుతున్న నష్టం చూడాలని అదేవిధంగా క్వారీలో జరుగుతున్న లావాదేవులపై నిధులు దుర్వినియోగం విచారణ జరపాలని వారు కోరారు. క్వారీలో జరిగే నిధుల లావాదేవులపై ఎటువంటి ఎకౌంటబిలిటీ లేదని ప్రతి సంవత్సరం జరగాల్సిన ఆడిట్ జరగటం లేదని ఆడిట్ జరిగితే క్వారీలోని తప్పు తడకలన్నీ కూడా బయటకు వస్తాయని సంబంధిత శాఖవారని నిర్వహణదారులు డబ్బులతో మేనేజ్ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. క్వారీ నిర్వహణదారులు ఎటువంటి పరిమిషన్ లేకుండా గ్రామస్తులు ఎటువంటి ముందస్తు హెచ్చరిక లేకుండా మెటల్ క్వారీని బాంబ్ బ్లాస్టింగ్ చేయటం వలన గ్రామంలో ఇల్లు బీటలు భారీ కూలిపోయే పరిస్థితికి వస్తున్నాయని, ఎప్పుడు ఏ రాయి వచ్చి ఎవరి మీద పడుతుందో అని భయంతో ఉంటున్నామని



వారి ఆవేదన వ్యక్తపరిచారు. క్వారీ వలన చుట్టుపక్కల ఉండే రైతులకు పంట నష్టం జరుగుతుందని పర్యావరణ కాలుష్యం కూడా జరుగుతుందని కావున దీనిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నత అధికారులు కూడా తమ ఫిర్యాదును పట్టించుకోకుంటే తాము ఇంకా న్యాయస్థానాన్నిఆశ్రయిస్తామనిహెచ్చరించారు ఫిర్యాదును పీవో, సబ్ కలెక్టర్ వారితో పాటు జిల్లా కలెక్టర్, డైరెక్టర్ మైనింగ్ అండ్ జియాలజీ విజయవాడ వారికి మెయిల్ ద్వారా పంపించినట్లు ఫిర్యాదుదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొడియం. అరుణ కుమారి, సారపు. దుర్గ భవాని, కోటం. పండమ్మ కోసు. దేవి శ్రీదేవి , చోడి. అనిల్ కుమార్ దొర పాల్గొన్నారు.

## గుర్లలో వైరల్ జ్వరాలు లేవు - ప్రజలు భయాందోళన చెందవద్దు

### తహసీల్దార్ పితాపురపు ఆదిలక్ష్మి

విజయనగరం, గుర్లఎల్లోసింగం
గుర్ల : మండలంలోని గుర్ల గ్రామంలో ఎటువంటి వైరల్ జ్వరాలు లేవని, ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని తహసీల్దార్ పితాపురపు ఆదిలక్ష్మి సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. గుర్లలో 50 మందికి చికెన్గున్య జ్వరాలు ఉన్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదన్నారు. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య లాంటి ఎటువంటి వైరల్ జ్వరాలతో బాధపడుతున్న వారు గుర్లలో లేరని వైద్య సిబ్బంది ద్వారా వచ్చిన రిపోర్ట్ మేరకు ఆమె ప్రకటన విడుదల చేశారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాచి చల్లార్చిన నీళ్ళ తాగాలని సూచించారు. వేడి వేడి ఆహార పదార్థాలు తినాలన్నారు. ముఖ్యంగా వ్యక్తి గత పరిశుభ్రత పాటించి వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఇది ఇలా ఉండగా జిల్లా పంచాయతీ అధికారి మల్లిఖార్జున, జిల్లా వైద్యాధికారి జీవనరాణి, జిల్లా మలేరియా అధికారి మణి, ఎంపీడీఓ రవికుమార్, ఈఓపీఆర్ డి అన్నపూర్ణదేవి, డాక్టర్ సత్యన్నారాయణలు గ్రామంలో పర్యవేక్షించారు.గ్రామ పురవీధుల్లో పర్యటించి పారిశుధ్యం పరిస్థితులను పరిశీలించారు. అలాగే గ్రామంలోని కొన్ని ఇళ్లకు వెళ్లి



పరిశీలించి జ్వర పీడుతులెవరైనా ఉన్నారా అని ఆరా తీశారు. ముందుగా గ్రామంలో పీ హెచ్ సీ వైద్యాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. విషజ్వరాలు రాకుండా ముందస్తు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యాధికారి డాక్టర్ వెంకటమధు, నేచురోపతి వైద్యాధికారిణి డాక్టర్ రజితారోయ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సిబ్బంది వర్షాలు తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలి..

### రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం



రంపచోడవరం ఆగస్టు 18 (ఎల్లో సింగం ప్రతినిధి):
సోమవారం గంగవరం మండలం నెల్లిపూడి గ్రామ సమీపంలోని మెయిన్ రోడ్డు కల్వర్టును రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ లు కల్వర్టును పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా.సింహాచలం మాట్లాడుతూ భారీ వర్షాలు కారణంగా వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉందని వర్షాలు తగ్గేవరకు కాలువలు ఎట్టి పరిస్థితుల్లో దాటువద్దని ఆయన అన్నారు. ఏజెన్సీలో అన్ని మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వరదలకు సంబంధించిన సమస్యలు తెలియజేసే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని పర్యటక ప్రాంతాలన్నీ వర్షాలు పూర్తిస్థాయిలో తగ్గేవరకు పర్యటకులకు ఎట్టి పరిస్థితుల్లో పర్యటక ప్రాంతాలకు అనుమతించడం జరగదని ఆయన అన్నారు. అన్ని మండలాలలో భారీ వర్షాల కారణంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు సిబ్బందికి అప్రమత్తం చేసి ముఖ్యమైన ప్రాంతాలలో డ్యూటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ అధికారుల వెంట తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు, గంగవరం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

### రంపచోడవరం ఎమ్మెల్యే మిరియల శిరీష విజయభాస్కర్



రంపచోడవరం ఆగస్టు 18 (ఎల్లో సింగం ప్రతినిధి):
వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రానున్న రెండు రోజులపాటు అరకు, పాడేరు సహా అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.జిల్లాలోని తక్కువ ఎత్తులో ఉన్న గ్రామాలు, లోయల ప్రాంతాలు వర్షాల కారణంగా జలప్రవాహాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండొచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారనీ రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష విజయ్ భాస్కర్ తెలియజేశారు. ఆమె మాట్లాడుతూప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర కారణాలు తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాల సమయంలో:పొంగిపొర్లే వాగులు, వంతెనలు దాటకుండా ఉండాలి.విద్యుత్ తీగలు, పెద్ద చెట్లు దగ్గరగా వెళ్లరాదు.అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలిప్రజల భద్రత కోసం జిల్లా యంత్రాంగం మరియు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోంది. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

# నిరుపేదల పాలిట సంజీవినిగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## 22 మందికి రూ.15.69 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్

రామచంద్రపురం, ఆగస్టు 18
నిరుపేదలకు అనారోగ్య సమయాలలో సంజీవినిగా ముఖ్యమంత్రి సహాయ నిధులు (సీఎంఆర్ఎఫ్) దోహదపడుతు న్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారు పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో 22 మంది నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.15 లక్షల 69 వేల 449 రూపాయల చెక్కులను మంత్రి సుభాష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఒక నిధని, నిరు పేదలకు, ప్రకృతి వైపరీత్యాల బాధితులకు, వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. అనారోగ్యంతో బాధపడే పేదలకు, అలాగే




ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే పథకమన్నారు. ఈ నిధిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్లకార్డుదారులు కలిగిన వారు సద్వినియోగం చేసుకో వచ్చునన్నారు.ఈ నిధిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్లకార్డుదారులు కలిగిన వారు సద్వినియోగం చేసుకో వచ్చునన్నారు. ప్రాణాంతక వ్యాధులు, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న పేదలు,ఎన్టీఆర్ వైద్య సేవ పరిధిలో లేని చికిత్సలు అవసరమైనవారు ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు ప్రజా ప్రతినిధుల సిఫార్సుతో ఈ ఆర్థిక సహాయం వైద్య ఖర్చులు నిమిత్తం పొంద వచ్చునన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు నివాళులర్పించిన బిజెపి నాయకులు

### సాయుధ పోరాటంలో బ్రిటిష్లను ఎదుర్కొన్న మహా మేధావి సుభాష్ చంద్రబోస్: అయినాల వెంకటేశ్వరరావు

దేవీపట్నం ఆగస్టు 18(ఎల్లో సింగం ప్రతినిధి):
భారతదేశ స్వతంత్ర పోరాటంలో అహింస మార్గంలోనే కాకుండా సాయిధ పోరాటంలో కూడా బ్రిటీష ర్లపై పోరాడుదామని పిలుపునిచ్చిన అపర మేధావి సమరసేనాని భారతీయ స్వాతంత్ర సమరయోధుడు విప్లవకారుడు బ్రిటిష్లను ఎదుర్కొనుటకు అతను భారత జాతీయ సైన్యాన్ని ఆజాద్ హిందూ ఫౌజ్ సంస్థను ఏర్పాటు చేసిన మహా మేధావి నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించడం జరిగినది ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఈ మహానీయుడు దేశానికి స్వతంత్రం కోసం చేసిన సేవలను కొనియాడడం జరిగినది దేవీపట్నం మండలం బిజెపి మండల అధ్యక్షులు అయినాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం సైన్యాన్ని ఏకతాటిపై నడిపించడానికి ఆజాద్ హిందూ ఫౌజ్ సంస్థని ఏర్పాటు చేసి బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించిన మహా మేధావి అని ఇండియన్ సివిల్ సర్వీస్కు ఎంపికైన సరే ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదిలిపెట్టి ఆజాద్ హిందూ ఫౌజు అను సంస్థ ద్వారా స్థానికంగా సైన్యాన్ని సమకూర్చి సొంత సైన్యంతో పాటు ఇతర దేశాల సహకారం కూడా అవసరమని స్వతంత్ర రావడానికి కీలక పాత్ర వహించిన వ్యక్తి ఆ ని కొనియాడారు.అదేవిధంగా ఆదివాసి జేఏసీ కన్వీనర్ పారా లీగల్ వాలంటీర్ య లగాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు ప్రిన్సాప్ వెల్త్ భారతదేశానికి పర్యటనకు వచ్చినప్పుడు దానికి వ్యతిరేకంగా ఆనాడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిరసన తెలిసినందుకు ఆరు నెలలు సుభాష్ చంద్రబోస్కు శిక్ష విధించడం జరిగినది



అప్పుడే ఆయన జైల్లో ఉంటుండగానే కలకత్తా శాసనసభకు ఎన్నికవ్వడం జరిగినది జైల్లో నిరాహార దీక్ష చేయడం వల్ల ఆరోగ్యం క్షీణించడం వల్ల కొన్ని కారణాలతో కొన్ని ష రతులతో అతను విడుదల చేయడం జరిగినది ఉప్పు సత్యాగ్రహంలో ఆయనను నిర్బంధించడం దేశ బహిష్కరణ చేయడం వంటి సంఘటనలు ఎదుర్కొన్న మహా దీరుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అయినాల వెంకటేశ్వ్రరావు, రాష్ట్ర ఆదివాసి జేఏసీ కన్వీనర్ పారా లీగల్ వాలంటీర్ య లగాడ నాగేశ్వరరావు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు పడమట లక్ష్మణరావు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఏ ఎస్ ఆర్ జిల్లా సమాచార హక్కు చట్ట కార్యదర్శి బొంతు చక్రి తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల ఏ ఒక్కరి దివ్యాంగుల పెన్షన్ కూటమి ప్రభుత్వం తొలగించదు

### తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్..



రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారని వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ,అర్హత గల ఏ ఒక్క దివ్యాంగుడికి చెందిన పెన్షన్ నిలిపివేయబడదని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ ఒక ప్రకటనలో తెలిపారు.గత వైసీపీ పాలనలో అనర్హులు దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందారని ఈ ఫిర్యాదుల ఆధారంగా 2025 జనవరి నుంచి జూలై వరకు ప్రభుత్వం పెన్షన్ల వెరిఫికేషన్ చేపట్టిందని వెరిఫికేషన్లో 85% కంటే తక్కువ అంగవైకల్యం ఉన్నవారికి రూ.15,000 పెన్షన్ స్థానంలో రూ.6,000 చెల్లిస్తున్నట్లు,40% కంటే తక్కువ అంగవైకల్యం ఉన్నవారికి దివ్యాంగుల పెన్షన్ నిలిపివేసి,60ఏళ్లు దాటిన వారికి రూ.4,000వృద్ధాప్య పెన్షన్ కేటాయిస్తున్నట్లు తెలిపారు.రీ-వెరిఫికేషన్లో అర్హత నిర్ధారించ బడితే మళ్లీ పెన్షన్ పునరుద్ధరించుకునే అవకాశం ఉందని అజీమ్ అన్నారు.గత వైస్సార్సీపీ ప్రభుత్వం లో అనర్హులకు పింఛన్ లు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఖజానాను కొట్టారని నిజమైన లబ్ధిదారుల నిధులను వైసీపీ శ్రేణులు లూటీచేసారని వాటిని గుర్తించి అనర్హులకు మాత్రమే కూటమి ప్రభుత్వం పింఛన్ తొలగించి ఆ నిధులను విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం ఖర్చు చేస్తుందని అజీమ్ అన్నారు.వైసీపీ వారు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ అన్నారు..

## అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలి సిపిఐ డిమాండ్

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్ ఆగస్టు పద్దెనిమిది
సోమవారం సూళ్లూరుపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా నిర్వహించింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన నిరుపేదలందరికీ పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు వారి ఇల్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల రూపాయల డబ్బులు ఆదేశాలు అందించాలని అదేవిధంగా ఇప్పటికే పూర్తయిన టిట్కో గృహాలను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని మండలంలోని భూ సమస్యలను కాలయాపన చేయకుండా పరిష్కరించాలని డిమాండ్లతో సూళ్లూరుపేట మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్ కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గా కార్యదర్శి సి సుధాకర్ రెడ్డి ఏఐటియుసి నియోజకవర్గ



కార్యదర్శి ఈ నాగేంద్రబాబు, సులూరుపేట రూరల్ కార్యదర్శి రమణయ్య, రోజు సహాయ కార్యదర్శి బాబు మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు డి చెంచమ్మ, పట్టణ సహాయ కార్యదర్శి సిహెచ్ బాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వి వెంకట కిష్టయ్య తత్తులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కౌన్సిల్గా, ఏపీ వక్ఫ్ బోర్డు తరపున బాధ్యతలు స్వీకరించిన కరిముల్లా



నందిగామ ఎల్లో సింగం
ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్గా, ఏపీ వక్ఫ్ బోర్డు తరపున బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు.మీ సేవలు న్యాయ వ్యవస్థలో మరింత న్యాయం, పారదర్శకత మరియు సమాజానికి మేలు చేకూర్చాలని ఆకాంక్షి స్తున్నాము.భవిష్యత్తు కార్యాచ రణలో మరిన్ని విజయాలు సాధించాలి అని మన స్ఫూర్తిగా కోరుకుం టున్నాము.

## నోటీసులు అందిన నెల రోజులలో అప్పీల్ చేసుకోవాలి ఎంపీడీవో రవికుమార్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....
వికలాంగ పింఛన్లు రద్దు అయితే నోటీసు అందిన నెల రోజులలో అప్పీల్ చేసుకోవాలని బొబ్బిలి ఎంపీడీవో పి. రవికుమా ర్ సోమవారం పత్రికలకు ఒక ప్రకటనలో తెలిపా రు.హెల్త్ పెన్షన్ 85 శాతం కంటే తక్కువ అంగవైకల్యం 85 శాతం కంటే తక్కువ అంగవైకల్యం 40 శాతా ని కి పైగా అంగవైకల్యం ఉంటే వికలాంగుల పింఛన్ రూ.6వేలు వస్తుందన్నారు. వికలాం గులకు 40శాతం కంటే తక్కువ ఉండి 60 ఏళ్లు వయస్సు ఉంటే వృద్ధా ప్య పింఛన్లు వస్తాయని తెలిపారు.60 ఏళ్ల లోపు వయస్సు ఉంటే పూర్తి గా పింఛన్లు రావని ఎం పీడీవో రవికుమార్ అన్నారు.



# ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

## సూపర్ సిక్స్ హామీల సహాకారం

### టీడీపి మహిళా నేత గులివిందల లీలావతి

**విజయవాడ ఎల్లో సింగం ఆగష్టు 18**
ఆర్టీసీ బస్సుల్లో మహిళాలకు ఉచిత ప్రయాణం సూపర్ సిక్స్ హామీలసహాకారమని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపి డ్వాక్రా అంగన్వాడీ మహిళా అధ్యక్షురాలు లీలావతి అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళాల భద్రత, సౌకర్యము ఆర్థిక శక్తివంతతకోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, ఉచిత ప్రయాణం ద్వారా గృహిణిలో విద్యార్థనులు ఉద్యోగిణులు అందరూ ప్రయాణఖర్చుభారంవిద్యార్థనులు ఉద్యోగిణులు అందరూ ప్రయాణఖర్చుభారం లేకుండా సౌకర్యంతమైన ప్రయాణించవచ్చని తెలిపేరు, ఇది కేవలం ఒక పథకం కాదు, మహిళా సాధికారతకు కొత్త అధ్యాయన మని పేర్కొన్నారు, ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం దేశనికిఆదర్శంగా నిలుస్తుందని, దీని ద్వారా మహిళలు స్వేచ్ఛగా భయమేమీ లేకుండా ప్రయాణంచే వాతావరణం ఏర్పడిందని ఇచ్చిన ప్రతిహామీని నేరవేర్చేదిశగా ప్రభుత్వం వేస్తుందని స్త్రీశక్తి పథకం మహిళాల జీవన విధానాన్ని మార్చే శక్తి కలిగిన సంక్షేమపథకం అన్నారు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లే మహిళాలకు ఇది ఎంతో ఉపయోగం కనుంది అని గులివిందల లీలావతి గారు తెలిపారు.



# మృతి చెందిన కార్మికుల కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలి

### ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు డిమాండ్






**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
మున్సిపల్ ఆప్కాస్ విధానంలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తూ అకస్మాత్తుగా మృతి చెందిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో కలక్టర్ కార్యాలయం వద్ద మృతి చెందిన కార్మికుల ఫోటోలతో వారి కుటుంబ సభ్యులు యూనియన్, సిఐటియు నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలక్టర్ శ్యాం ప్రసాదుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ ఈ సమస్య రెండు సంవత్సరాలుగా ఉందని, ఇప్పటికే ఈ జీఓ 25 ప్రకారంగా రాష్ట్ర వ్యాప్త అన్నీ మున్సిపాలిటీలలో కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించారని, అందులో భాగంగా మన మన్యం జిల్లాలో కూడా పాలకొండ, సాలూరు ప్రాంతాలలో ఉద్యోగ కల్పన జరిగిందని, కానీ పార్వతీపురం మున్సిపాలిటీలో జీవో అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. ఇది కేవలం కుట్రలలో భాగంగా భావించాల్సి వస్తుందని విమర్శించారు. జీవో నెంబర్ 25 ను పటిష్టంగా అమలు చేసి కార్మికుల కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని, రాత్రి వేళల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ఎలాంటి రక్షణ లేదని రాత్రి వేళల్లో కాకుండా పగలు విధులు నిర్వహించే విధంగా మార్పు చేయాలని, యోగాంధ్ర కార్యక్రమంలో పనిచేసిన కార్మికులకు టిఏ, డిఏలు ఇవ్వాలని, మున్సిపల్ వాహనాలు నడుపుతున్న సీనియర్ వర్కర్లను డ్రైవర్లుగా గుర్తించాలని, మున్సిపల్ వర్కర్లకు అధికారులు వేధింపులు లేకుండా చూడాలని, ఈ సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తు పోరాటాలకు కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, జిల్లా కార్యదర్శి బి.వి.రమణ, పట్టణ కార్యదర్శి బి.సూరిబాబు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ సింహాచలం, ఎన్.శంకర్రావు, బి.బాలు, టి.భానుప్రసాద్, కె.రాంబాబు, ఎస్.వినయ్ కుమార్, జె.లక్ష్మి, ఎం.మహేంద్ర, బి.నాగమణి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....**
పారిశుద్ధ్య పనుల్లో నిర్ల క్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పురపాలక కమిషనర్ ఎల్ రామల క్ష్మి హెచ్చరించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా సోమవారం శానిటరీ ఇన్ స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేష న్ అండ్ ఎన్విరాన్మెంట ల్ సెక్రటరీ లతో పట్టణం లో ఉన్న మేదరబంద, నంబియార్ వేణు మిల్లు రోడ్డు,టీబీఆర్ థియేటర్ రోడ్డులో ఆమె పర్యటిం చారు.ఈ మేరకు మేద రబంద రోడ్డులో ఇటీవల కురిసిన వర్షాలకు జల మయమైన ప్రాంతాలను పరిశీలించారు.వాటిని వెంటనే క్లియర్ చేయిం చాలని సిబ్బందికి ఆదే శించారు. కాలువల ప క్కన ఉన్న హీప్స్ తొల గించి కాలువల్లోకి నీరు పారే విధంగా చేయాలని ఆదేశించారు.వర్షాలు కు రుస్తున్నందున వాటర్ లాగింగ్ ఏరియాలను గు ర్తించి ఎప్పటికప్పుడు క్లి యర్ చేయించాలని పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి సిబ్బంది కి ఆదేశించారు.ఈ కార్య క్రమంలో పురపాలక శానిటరీ ఇన్ స్పెక్టర్ సి హెచ్ మురళీ, శానిటరీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు..ఈ మేరకు మేద రబంద రోడ్డులో ఇటీవల కురిసిన వర్షాలకు జల మయమైన





ప్రాంతాలను పరిశీలించారు.వాటిని వెంటనే క్లియర్ చేయిం చాలని సిబ్బందికి ఆదే శించారు. కాలువల ప క్కన ఉన్న హీప్స్ తొల గించి కాలువల్లోకి నీరు పారే విధంగా చేయాలని ఆదేశించారు.వర్షాలు కు రుస్తున్నందున వాటర్ లాగింగ్ ఏరియాలను గు ర్తించి ఎప్పటికప్పుడు క్లి యర్ చేయించాలని పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి సిబ్బంది కి ఆదేశించారు.ఈ కార్య క్రమంలో పురపాలక శానిటరీ ఇన్ స్పెక్టర్ సి హెచ్ మురళీ, శానిటరీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు..

## వినికిడి యంత్రాన్ని పంపిణీ చేసిన కలెక్టర్



**పార్వతీపురం, ఎల్లో సింగం ప్రతినిధి:**
జిల్లా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ఎంతో మంది లబ్దిపొందుతున్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండలం బొడ్లపాడు గ్రామానికి చెందిన రాజాన రామయ్య తనకు వినికిడి సమస్య ఉందని, కావున వినికిడి యంత్రాన్ని మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తక్షణమే స్పందిస్తూ వినికిడి యంత్రాన్ని పంపిణీ చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే పీజీఆర్ఎస్ లక్ష్యమని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అధికార ప్రతినిధి రమణ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పందులకు నివాసంగా ఏర్పడుతున్న ఏం.అర్.ఓ.కార్యాలయ ప్రాంగణం



**ముదినేపల్లిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:::**
పందులకు నివాసంగా ఏర్పడుతున్న ఏం.అర్.ఓ.కార్యాలయ ప్రాంగణం ముదినేపల్లి మండల తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో గత కొంత కాలముగా కార్యాలయ ప్రాంగణములో శిధిలమైన పాత కార్యాలయం చుట్టూ మొక్కలు పెరిగి గుబురుగా ఉండుటచేత ప్రతిరోజు పందులుకి నివాసాలుగా మారి నా కూడా పట్టించుకోకుండా వున్న వైనం,ముదినేపల్లి లో ఏం.అర్.ఓ. కార్యాలయం ఆవరణలో గల గృహ నిర్మాణ కార్యాలయం,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం,ఏం.ఈ.ఓ.కార్యాలయం,వ్యవసాయ శాఖ కార్యాలయం, ఏం.పీ.డీ.ఓ.కార్యాలయంలలొ నిత్యము మండలంలోని ని వివిధ శాఖల అధికారులు అయా కార్యాలయాలకు వస్తూ , చూస్తూండి కూడా, మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజల వారి వారి కార్యాలయ పనులకు వస్తుండటంతొ,పందులు పిల్లలని చేసి ఆవరణలొ తిరుగుతున్నాయని, కార్యాలయాలకు వస్తున్న ప్రజలు భయ బ్రాంతులకు గురి అవుతున్నామని వాపోతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## పలు పత్ర ద్రావణంతో పంటలకు అధిక లాభాలు....



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**
పలుపత్ర ద్రావణంతో పంటలకు అధిక లాభాలు ఉన్నాయని ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఉరిటి శంకరరావు రైతులకు సూచించారు.మండలంలోని సీతయ్యపేట గ్రా మంలో పలుపత్ర ద్రావ ణాన్ని వ్యవసాయశాఖ ఏడీ మజ్జి శ్యామ్ సుం దర్ రావు ఆధ్వర్యంలో 200 లీటర్లు పలుపత్ర ద్రావణాన్ని సామూహి కంగా తయారు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధులు జర్నలిస్టులు...

## సీనియర్ జర్నలిస్టులను సత్కరించిన ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి

జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారదుల ని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. సోమవారం బొబ్బిలి రోటరీ మరియు కారుణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు, రోటరీ క్లబ్ అధ్యక్షులు వారణాసి శ్రీహరి,కార్యదర్శి శివకాం త్ ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ యూనియ న్ ఆఫ్ వర్కింగ్ జర్నలి స్ట్ 68 వ వార్షికోత్సవ నేపథ్యంలో 25 సంవత్స రాలు పై బడి జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ నియోజకవర్గ స్థాయిలో ఉన్న ఏడుగురు సీని యర్ జర్నలిస్టులను సత్కరించే కార్యక్రమా న్ని స్థానిక ఎన్ అర్ ఐ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బేబినాయ న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడు తూ జర్నలిజం చాలా కష్టమైన వృత్తని సుదీర్ఘ కాలం పాటు పాత్రికేయు లు గా సమాజానికి సేవ లు అందించటం గొప్ప విషయమని అన్నారు. ప్రభుత్వ పరంగా, వ్యక్తి గతంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. అనంతరం రోటరీ, కారు ణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ సమాజాన్ని జాగృతం చేసి చైతన్య పరచేది జర్నలిస్టులేనని అన్నా రు.ప్రజాస్వామ్య వ్యవస్థ కు నాలుగో స్తంభం జర్న లిజం అని తెలిపారు. నాణ్యమైన,అవినీతిర హిత సమాజ నిర్మాణం లో జర్నలిస్టుల పాత్ర కీ లకమని కొనియాడారు. ఈ సమావేశం అనంత రం సుదీర్ఘ కాలంగా జర్నలిజం వృత్తిలో కొన సాగుతున్న సీనియర్ జర్నలిస్టులు బొబ్బిలి మండలం నుండి కందుల వాసుదేవరావు, వి రవిశంకర్,కె ఆచారి ఆదినారాయణ,బాడం గి మండలం నుంచి గొట్టాపు కృష్ణమూర్తి, రాజా సాహెబ్,రామభద్ర పురం నుంచి ఆకుల వెం కటరావు,మమ్ముల తిరు పతిరావు లను ఎమ్మెల్యే బేబినాయన,పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, పట్టణ తెలుగుదే శం పార్టీ అధ్యక్షులు గె%శీ%బలి శ్రీనివాసరావు ఎన్ అర్ ఐ సీఈఓ సిం ద్రీ శ్రీనివాసన్ రోటరీ,కా రుణ్య సంస్థ ప్రతినిధు లు ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను బహుమతిగా అందజేశా రు. సన్మాన గ్రహీత సీని యర్ జర్నలిస్ట్ కందుల వాసుదేవరావు మాట్లా డుతూ జర్నలిస్టులు వృత్తి యెడల నిబద్ధత ను కలిగించేలా ప్రభు త్వం నుంచి ఆర్థిక వెసు లుబాటు,జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం, ఆరో గ్య భద్రత కల్పించాలని ఎమ్మెల్యే బేబినాయన ప్రభుత్వం దృష్టికి తీసు కొని వెళ్లి జర్నలిస్టులకు న్యాయం చేయాలని కో రారు.ఈ కార్యక్రమంలో రోటరీ,కారుణ్య సభ్యు లు సి హెచ్ జె ప్రవీణ్ కుమార్, నితీష్, నాగరాజు, రామకృష్ణ, జయప్రకాష్, రమేష్,





చిన్నారావు,చందు, అశోక్, దుర్గ తదితరలు పాల్గొన్నారు..

# అర్హత గల ఏ ఒక్కరి దివ్యాంగుల పెన్షన్ కూటమి ప్రభుత్వం తొలగించదు

### టిడిపి విభిన్న ప్రతిభవంతుల రాష్ట్ర కార్యదర్శి వేంపాటి ప్రవీణ్

రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తు,అర్హత గల ఏ ఒక్క దివ్యాంగుడికి చెందిన పెన్షన్ నిలిపివేయబోమని టీడీపీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి వేంపాటే ప్రవీణ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2019-24లో వైఎస్సార్‌సీపీ పాలనలో అనర్హులు దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందారని ఆయన ఆరోపించారు.ఆ ఫిర్యాదుల ఆధారంగా 2025 జనవరి నుంచి జూలై వరకు ప్రభుత్వం పెన్షన్ల వెరిఫికేషన్ చేపట్టిందని,వెరిఫికేషన్‌లో 85% కంటే తక్కువ అంగవైకల్యం ఉన్నవారికి రూ.15,000 పెన్షన్ స్థానంలో రూ.6,000 చెల్లిస్తున్నట్లు,40% కంటే తక్కువ అంగవైకల్యం ఉన్నవారికి దివ్యాంగుల పెన్షన్ నిలిపివేసి,60 ఏళ్లు దాటినవారికి రూ.4,000 వృద్ధాప్య పెన్షన్ కేటాయిస్తున్నట్లు వివరించారు.రీ-వెరిఫికేషన్‌లో అర్హత నిర్ధారించబడితే మళ్లీ పెన్షన్ పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుందన్నారు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు.భాదితులు ఎవ్వరికైనా నిజంగా,నిజాయితీగా తగిన అదారాలతో ఫింక్షన్ రానీయేడల నాకు తెలియపర్చినచో పెన్షన్ను ఇప్పించటానికి పెన్షన్ ఇప్పించడానికి



అధికారులకి తెలియచేసి ప్రభుత్వము దృష్టికి తీసుకువెళ్లి ఫింక్షన్ ఇప్పంచగలనని మీడియా ద్వారా తెలియపర్చారు

## టిడిపి కార్యాలయాన్ని పునః ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం వైకేయం కాలనీలో సుందరంగా తీర్చిదిద్దిన టిడిపి కార్యాలయాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పున ప్రారంభించారు. గతంలో నిర్మించిన కార్యాలయానికి నూతనంగా ద్వార బంధాలు, తలుపులు అమర్చి అందంగా తయారు చేశారు. ఈ కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే విజయ్ చంద్ర దంపతులు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు తెలుగువీర మహిళలు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఎమ్మెల్యే సతీమణి తాంబూలాలు ఇచ్చి సత్కరించారు. అలాగే టిడిపి నాయకులు కార్యకర్తలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముదినేపల్లిలో జాతీ పిత మహాత్మాగాంధీ బసచేసిన బంగ్లా కాలాగర్భంలో కలసిపోయి పందులకు నివాసం పై వాపోతున్న ప్రజలు

ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:::

ముదినేపల్లిలో జాతీ పిత మహాత్మాగాంధీ బసచేసిన బంగ్లా కాలాగర్భంలో కలసిపోయి పందులకు నివాసం పై వాపోతున్న ప్రజలు భారతదేశం స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పరిపాలన బానిస చెర నుండి దేశప్రజలకు విముక్తి కల్పించాలనే సంకల్పముతో కుల,మతాలకు అతీతంగా దేశప్రజలందరితో కలిసి గ్రామ,గ్రామమాల మీదగా శాంతియుతంగా ఉప్పు సత్యాగ్రహం చేస్తూ,నాడు ముదినేపల్లి లో బ్రిటీష్ వాళ్ళుచే నిర్మించిన విశ్రాంతి బంగ్లాలో సత్యాగ్రహ సమయంలో రాత్రి బస చేసిన భవనం, కొన్ని సంవత్సరాలు మండల కార్యాలయం గా విధులు నిర్వహించిన నాటి గుర్తుగా గాంధీజి బసచేసిన భవనం నేడు శిథిలమై పెద్ద,పెద్ద,వృక్షంల చేత గుబురు పొదల చేత దట్టంగా పెరిగి పందులకు నివాసాలకు నిలయంగా మారిందని, నాటి బస భవన ప్రాంగణములోనే ప్రస్తుత ముదినేపల్లి తాసిల్దారు కార్యాలయం ఉందని, గత కొన్నేళ్లుగా పాడుబడిన బస భవనం, జాతిపిత గాంధీజీ బస చేసిన భవనం మరుగున పడుతూన్న కూడా అధికారులు పట్టించుకోక పోవుట చేత గతంలో పలు,పలు సార్లు ఏలూరు జిల్లా బి.జే.పి.పార్టీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ అధ్యర్యములో మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి అధ్యక్షతన బి.జే.పీ.కుటుంబ సభ్యులతో కలసి ర్యాలీలు నిర్వహించి బస భవనఅభివృద్ధికి కృషి చేసి తగిన చర్యలు తీసుకోవాలని అనేక పర్యాయాలు అప్పటి అధికారులుకి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చారని, నేటికీ తగినచర్యలు తీసుకోలేదని మండలం



లోని ప్రజలు,గాంధేయ వాదులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ముదినేపల్లి లోని విశ్రాంతి భవనాన్ని బాగుచేయటానికి ప్రభుత్వానికి తెలియచేసి జాతిపిత గాంధీజి పేరుపై నిర్మించాలని, వున్న స్థలాన్ని గాంధీజీ స్మృతీవనంగా తీర్చిదిద్దాలని,రాబోవు భావి తర,తరాల ప్రజలకు తెలియచేయాలని, భావితరాల విద్యార్ధి దశలో వున్న చిన్నారులకు వారాంతరపు సెలవల్లో విహార యాత్ర కోసం మండలంలోనే గాందిజి గుర్తుగా పార్క్ ని నిర్మించాలని, ముదినేపల్లిని చరిత్ర పుటల్లో భాగస్వామ్యం కోసం అధికారులు,ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ఆర్టీసీ కాంప్లెక్స్ లో కూలిన చెట్టు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి

బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ లో గత మూడు రోజులు గా కురుస్తున్న వర్షాలకు భూమి నాని సైకిల్ స్టాం డ్ వద్ద ఉన్న చెట్టు కూ లింది.చెట్టు కూలడంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు.చెట్టు కూల డంతో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు బస్సులు రాకపో కలకు అంతరాయం కలుగుతుంది.కావున అధికారులు స్పందించి కూలిన చెట్టును తొల గించాలని ప్రయాణికు లు, ఆర్టీసీ సిబ్బంది కో రుతున్నారు...



# జర్నలిస్టులకు అండగా ఉంటాం....

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సీనియర్ జర్నలిస్టులకు ఘనంగా సత్కారం....





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**

సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏపీయూడబ్ల్యూజే 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్యఅతిథిగా, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందల్, ఏటీకే స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఖలీల్ బాబు విశిష్ట అతిథి లుగా హాజరయ్యారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహాపాత్రో అధ్యక్షతన జరిగిన

ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంబేద్కర్ తొలుత స్వర్గీయ గురజాడ అప్పారావు, సర్ సి వై చింతామణి, మానుకొండ చలపతిరావు చిత్రపటాల కు జ్యోతి వెలిగించి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లకు ఎదుర్కొని ప్రజా సంక్షేమం కోసం, సమాజ అభివృద్ధి కోసం జర్నలిస్టులు శ్రమించడం గొప్ప విషయమని అన్నారు. జర్నలిజం వృత్తి సవాళ్లతో కూడుకున్నదని అన్నారు. సమాజంలోని మంచి చెడులను బయటకు తీయగలిగే శక్తి ఒక్క జర్నలిజంకే ఉందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తాను సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు.జర్నలిస్టులకు అండగా ఉంటానని, నగరంలోని జర్నలిస్టుల ఆరోగ్య భీమా ప్రీమియం చెల్లించేందుకు సైతం ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ విభాగానికి జర్నలిస్టుల సహకారం గొప్పదని అన్నారు.జర్నలిస్టులకు త్వరలో క్యూఆర్ కోడ్ తో కూడిన వెహికల్ స్టికర్లు నకిలీల నిరోధానికి మంజూరు చేస్తామని ప్రకటించారు. ఏటికే స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖలీల్ బాబా మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి సైతం జర్నలిస్టు లు తమ విధులను నిర్వర్తించడం అభినందనీయమన్నారు.

పెద్దగా ఆదాయం లేనప్పటికీ జర్నలిజం వృత్తిని నమ్ముకున్న జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పి ఎస్ వి ప్రసాద్, మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి మీ వంతు సహకారాన్ని అందించాలని కోరారు,ఈ వృత్తినే నమ్ముకుని ఉన్న వారికి ఇంటి స్థలాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు, ఇందుకోసం ఒక హౌసింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు,

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహా పాత్రో మాట్లాడుతూ,ఇటీవల కాలంలో విజయనగరం లో కొంతమంది జర్నలిస్టులు మృతి చెందారని వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి సహకారం అందించాలని వారికి అండగా నిలవాలని కోరారు,

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పంచాది అప్పారావు మాట్లాడుతూ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేర్చాలని కోరారు,

ఈ కార్యక్రమంలో చిన్న మధ్యతరహా పత్రికల జిల్లా అధ్యక్షుడు కే జే శర్మ మాట్లాడుతూ, సమాజంలో

చిన్న, మధ్యతరహా పత్రికలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి.ఆదాయ వనరులు తక్కువగా ఉండటం, పెద్ద పత్రికలతో పోలిస్తే, ఈ పత్రికలకు ప్రకటనలు చాలా తక్కువగా వస్తాయని. ఇది వాటి ప్రధాన ఆదాయ వనరును దెబ్బతీస్తుందని చెప్పారు.

ఎప్పుడో ఒకేసారి వచ్చే ప్రభుత్వ ప్రకటనల కోసం ఎదురుచూడాల్సి రావడం, అవి సమయానికి రాకపోవడం ఒక వేళ ఎప్పుడైనా ప్రకటన వచ్చిన సమయానికి ఆ డబ్బులు అందకపోవడం కూడా ఒక సమస్యగా మారుతోంది,

ముద్రణ ఖర్చులు పేపర్ ధరలు, రవాణా ఖర్చులు పెరగడం వల్ల ఆర్థిక భారం పెరుగుతోంది దీంతో పత్రిక నడడలేక అనారోగ్యంతో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుందన్నారు, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని పత్రికలకు సంబంధించిన ప్రభుత్వ ప్రకటనలు అందించి చిన్న మధ్యతరహా పత్రికలకు సంక్షేమానికి మీ వంతు సహకారాన్ని అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎం ఎస్ ఎన్ రాజు, ఆరిపాక రాము, చిన్న పత్రికల సంఘం జిల్లా కార్యదర్శి సముద్రాల నాగరాజు, సీనియర్ జర్నలిస్టు కందుల వాసు తదితరులు పాల్గొని ప్రసంగించారు

ఈ కార్యక్రమంలో భాగంగా 25 ఏళ్ల సర్వీస్ నిండిన సుమారు 90 మంది సీనియర్ జర్నలిస్టులను, చిన్న పత్రికలు ఎడిటర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో . కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులుఎలిశెట్టి సురేష్ ,బి.చక్రవర్తి,బి. డేవిడ్ రాజు, వేదుల సత్యనారాయణ,జె.శేషగిరిరావు,లింగాల నర్సింగరావు, మంత్రి ప్రగడ రవి,శెట్టి గోవింద రావు, కల్లేపల్లి శ్రీనివాసరావు,బంకూరు శంకర్రావు, జయరాజ్, దేవీ,సీమ, ప్రవీణ, మణికంఠ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ముందు ఉదయం స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద ఉన్న సర్ సి వై చింతామణి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాలకు మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ జాతీయ సేవా పురస్కారం....

## ఈ నెల 24న రావులపాలెంలో ప్రధానం

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....**

డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెంది న మదర్ థెరిస్సా ఎడ్యు కేషనల్ సొసైటీ జాతీయ సేవా పురస్కారం - 20 25 నకు నగరానికి చెంది న సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాల హేమసుంద రరావు ఎంపికయ్యారు.ఈ అవార్డును హేమసుందర్ ఈ నెల 24 ఆదివారం ఉదయం రావులపాలెం లోని సీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే అవార్డుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథులచే అందుకోను న్నట్లు సీనీయర్ జర్నలి స్ట్ నేమాల హేమ సుంద ర్ తెలిపారు. వివిధ రం గాలలో సమాజానికి సేవలు అందిస్తున్న సేవా పరులకు మదర్ థెరిస్సా ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా పురస్కారం ం 2025 ప్రముఖులచే ప్రధానం చేయనున్నట్లు ఆ సంస్థ అదినేత డా.దిడ్ల కిషోర్ తెలియ జేశారు.అందులో భాగం గా డా.నేమాల విశాఖ జిల్లాలో పాత్రికేయునిగా గత మూడు దశాబ్దాల కు పైగా సమాజానికి అందిస్తున్న నిస్వార్థ సేవ లను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిన ట్లు డా.దిడ్ల కిషోర్ తెలిపారు..



## అన్నక్యాంటీన్లకు పేద ప్రజల నుండి విశేష స్పందన

**గుంటూరు, ఎల్లో సింగం ప్రతినిధి....**

అన్నక్యాంటీన్లకు పేద ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని, గుంటూరు నగరంలో క్యాంటీన్ కి వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహారం అందించేందుకు అక్షయ పాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో ఏర్పాటు చేసిన 7 అన్న క్యాంటీన్లకు ప్రతి రోజు ఆహారం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతూ ఉందన్నారు. అక్షయపాత్ర సిబ్బంది ప్రతి రోజు ఇండెంట్ రూపొందించేప్పుడు క్యాంటీన్ కి వచ్చే వారికి ఆహారం అందలేదని ఫిర్యాదు రాకుండా చూడాలన్నారు. అలాగే జిఎంసి నుండి క్యాంటీన్ల వారీగా విధులు కేటాయించిన నోడల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు కల్పించాలన్నారు. క్యాంటీన్లలో శుచి, శుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున త్రాగునీటి సరఫరాలో జాగ్రత్తవహించాలన్నారు.

## అర్జీల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**గుంటూరు, :ఎల్లో సింగం ప్రతినిధి....**



గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. పిజిఆర్ఎస్ లో మేయర్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 16 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని మేయర్, కమిషనర్లు వస్తున్నారని, తెలియచేయాలన్నారు.సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 33 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 10, ఇంజినీరింగ్ విభాగం 14, రెవెన్యూ విభాగం 4, ప్రజారోగ్య విభాగం 2, ఉపా సెల్ విభాగం సంబందించి 3 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఇంచార్జి ఎంహెచ్ఓ రామారావు, ఆయా విభాగ సూపరిండెంట్లు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in